

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
గుంటూరు పల్నాడు
శుక్రవారం 24 అక్టోబర్ 2025 - పేజీలు 8


### తెనాలిలో కంట్రోల్ రూమ్



**తెనాలి, మేజర్ న్యూస్ :** తెనాలిలో ఎడతెరపి లేని వర్షాలతో జనజీవనం అస్తవ్యస్తంగా మారింది. గురువారం ఉదయం నుండి కురుస్తున్న వర్షంతో రోడ్లు జలమయమయ్యాయి. ఎడతెరపి లేని వర్షంతో వ్యాపారులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. వర్షానికి ప్రజానీకం ఇళ్లకే పరిమితమయ్యారు. భారీ వర్షాల నేపథ్యంలో మున్సిపల్ కార్యాలయంలోని పురసేవ కేంద్రంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశారు. ఏమైనా ఇబ్బందులు తలెత్తితే టోల్ ఫ్రీ నెంబర్ 18004256468 కు సమాచారం అందించాలని మున్సిపల్ కమిషనర్ అప్పలనాయుడు కోరారు. శివారు ప్రాంత ప్రజలు జాగ్రత్తగా ఉండాలని సూచించారు. కాల్ సెంటర్లో 24 గంటలు సిబ్బంది అందుబాటులో ఉంటారని తెలిపారు. భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలకు అత్యవసర సేవలు అందించేందుకు తహశీల్దారు కార్యాలయంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసినట్లు తహశీల్దారు కె వి గోపాల కృష్ణ తెలిపారు. 8897128708, 9951712057 నెంబర్లకు అత్యవసర పరిస్థితుల్లో సమాచారం అందించవచ్చని తెలిపారు. రెవెన్యూ కార్యదర్శులు తహశీల్దారు కార్యాలయంలో అందుబాటులో ఉంటారని చెప్పారు. రూరల్ పరిధిలోని గ్రామాల్లో విఆర్వో లు అందుబాటులో ఉంటారని చెప్పారు.

### లోతట్టు ప్రాంతాలను పరిశీలించిన మండల అధికారులు




**దుగ్గిరాల, మేజర్ న్యూస్:** వాయుగుండం ప్రభావం వలన ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు దుగ్గిరాల గ్రామంలోని పలు ప్రాంతాల లో నీరు నిలిచి పోవడంతో గురువారం మండల అధికారులు పరిశీలించారు. గ్రామపంచాయతీ పరిధిలో గల ఎస్సీ కాలనీ లోని ప్రాంతాలను పరిశీలించి భారీ వర్షాల విషయంపై తగు జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల భవనాన్ని కూడా పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఏ. శ్రీనివాసరావు, డిప్యూటీ ఎంపీడీవో కేజే నెహ్రూ, పంచాయతీ కార్యదర్శి కె .వివేకానంద తదితరులు పాల్గొన్నారు.

# భారీ వర్షాలు..
# అప్రమత్తమైన అధికారులు..!



**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో:** నగరంలోనీ పలు ప్రాంతాలతో పాటు, జిల్లాలో వివిధ ప్రాంతాల్లో వర్ష ప్రభావిత ప్రాంతాల్లో జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా గురువారం పర్యటించారు. గురువారం ఉదయం నుండి వర్షాలు విస్తృతంగా కురుస్తుండటంతో లోతట్టు ప్రాంతాలు, నీరు నిల్వ ఉండే ప్రాంతాల్లో పర్యటించారు. మూడు వంతెనలు వద్ద, బ్రాడిపేట నాలుగవ లైన్ మీదుగా పర్యటించి పట్టాభిపురం అండర్ వే బ్రిడ్జి (కంకర గుంట బ్రిడ్జి)ని పరిశీలించారు. విపత్తుల సమయంలో జన జీవనానికి ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని నగర పాలక సంస్థ అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా ఎక్కువ వర్షాలు కురిసే సమయంలో అత్యంత అప్రమత్తతతో వ్యవహరించాలని, ఎక్కడా నీరు నిలువ లేకుండా చూడాలని అన్నారు. మురుగు నీటి వ్యవస్థను మరింత పక్కాగా చేపట్టాలని సూచించారు. అచ్చట నుండి నంబూరు వద్ద బుడంపాడు కాలువను, గుంటూరు చానెల్, గుంటూరు నల్లాను పరిశీలించారు. గుంటూరు చానెల్, గుంటూరు నల్లా నుండి ప్రవాహం సక్రమంగా జరిగి, నంబూరు గ్రామానికి ఇబ్బంది లేకుండా ఉండటానికి అవసరమగు కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని జలవనరుల శాఖ పర్యవేక్షక ఇంజనీర్ ను ఆదేశించారు. నంబూరు వద్ద ఆక్రమణలు తొలగించుటకు చర్యలు తీసుకోవాలని రెవిన్యూ డివిజనల్ అధికారిని ఆదేశించారు. కంతేరు రోడ్ అండర్ బ్రిడ్జి వద్ద పరిస్థితిని పరిశీలించారు. ఎర్రవాగు, కంతేరు వాగు, కోటెళ్లవాగు లను పరిశీలించారు. ఎర్రవాగు, కంతేరు, కోటెళ్లవాగులకు గండి పడే అవకాశాలు ఉన్న ప్రదేశాలు గుర్తించి తగిన అంచనాలు తయారు చేయాలని ఆదేశించారు. నగర పాలక సంస్థ అదనపు కమిషనర్ చల్లా ఓబులేసు నిత్యం చేపడుతున్న కార్యక్రమాలు, విపత్తుల

వివరాలు 2, 8 లో...

## జగన్ గుట్టును బయటపెట్టింది గూగులే

**వైఎస్ వివేకానందరెడ్డిని హంతకుల్ని పట్టించిన గూగుల్ టేకవుట్**
**ఏపీటిఎస్ చైర్మన్ మన్నవ మోహనకృష్ణ వెల్లడి**



**గుంటూరు, మేజర్ న్యూస్:** 'చెప్పిన అబద్దాలు పదేపదే చెప్పడం... ఆ అబద్ధాలతో ప్రజల్ని నమ్మించి మోసం చేయడం వైసీపీ నాయకుడు జగన్‌కు వెన్నతో పెట్టిన విద్యగా మారింది ఏ పి టి ఎస్ చైర్మన్ మనవ మోహన్ కృష్ణ అన్నారు.. గురువారం జగన్‌రెడ్డి విలేకరుల సమావేశంలో మాట్లాడిన తీరు దృశ్యం సినిమాను గుర్తుకు తెచ్చిందనీ. నేను ఒక పిచ్చోడిని,. మీరు కూడా నా పిచ్చి మాటలు నమ్మండి,జనాలను పిచ్చోలని చేయండి,అనే విధంగా జగన్,ఆ పార్టీ నాయకులకు తర్ఫీదు ఇచ్చినట్లుగా ఉంది.” అని ఏపీ టెక్నాలజీ సర్వీసెస్ చైర్మన్ మన్నవ మోహనకృష్ణ ఎద్దేవా చేశారు. రూ.1.33 లక్షల కోట్ల పెట్టుబడితో విశాఖలో గూగుల్ సంస్థ డేటా సెంటర్ ఏర్పాటు చేస్తుంటే... దాన్ని జీర్ణించుకోలేని జగన్ అండ్ కో

2 లో

## టిడ్కో ఇళ్ల పట్టాల పంపిణీ

**పాల్గొన్న జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా, ఎమ్మెల్యే చదలవాడ అరవిందబాబు**



వివరాలు 2లో...



# టిడ్కో ఇళ్ల పట్టాల పంపిణీ

**పల్నాడు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో :** గతంలో దరఖాస్తు చేసుకున్న టిడ్కో లబ్ధిదారులకు పట్టాలను అందజేశారు. సుమారు 217 మందికి స్థానిక ఎమ్మెల్యే చదలవాడా అరవింద బాబు జిల్లా కలెక్టర్ కృత్తికా శుక్లాల చేతుల మీదగా అందజేశారు. జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా మాట్లాడుతూ ఇచ్చిన మాట ప్రకారం ఎమ్మెల్యే చదలవాడ అరవింద్ బాబు, ఇక్కడికి వచ్చామని మీ అందరికీ పట్టాలు ఇచ్చినందుకు సంతోషంగా ఉందని, మీరు సంతోషంగా ఉన్నారాని మాట్లాడుతూ ఉత్సాహం నింపారు. కమిటీ చైర్మన్ కోటేశ్వరరావు, మరో ఇద్దరు ప్రజా ప్రతినిధులు, ఆర్డిఓ, మున్సిపల్ అధికారి, టిడ్కో ఎస్.సి,ఈఈలకు కూడి వచ్చిన మీ అందరికీ సొంత ఇంటి వారవు తున్నందుకు శుభాకాంక్షలు తెలుపుతున్నానన్నారు. కానీ ఇంత చక్కగా ఇన్ని వసతులతో కూడిన ఇళ్లను ఇక్కడే చూస్తున్నాను, ఇక్కడ అన్ని వసతులు అను కూలంగా ఉన్నాయని, మరుగుదొడ్లు, మురుగు కాలవలు, తాగునీరు, వాటర్ ట్యాంక్, ఇక్కడ ఎమ్మెల్యే, ఇక్కడే మున్సిపల్ కమిషనర్, ఆర్డిఓ, టిడ్కోగృహ అధికారులు ఎంతో కష్టపడి పనిచేశారని,పోలీసులు, విద్యుత్ శాఖ,తాగునీటి వసతి సౌకర్యాలు అన్నీ వచ్చాయని జిల్లా కలెక్టర్ తెలిపారు. అనంతరం జిల్లా కలెక్టర్ కృతికా శుక్లా, ఎమ్మెల్యే డాక్టర్ చదల వాడ అరవింద బాబు లు ధ్రువీకరణ పత్రాలను లబ్ధిదారులకు అందజేశారు.ఇల్లు ఇచ్చిన అందరూ ఇక్కడ వచ్చి ఉంటే ఇక్కడకు అంగన్ వాడి స్కూలు,పిల్లల కోసం స్కూలు, ఆసుపత్రి అన్నీ ఇక్కడికే వస్తాయని తెలిపారు.ఇంకా కోర్ట్ కేసులో పెండింగ్‌లో గృహాలను త్వరితగతిన వాడుకలోకి తీసుకురావాలి మున్సిపల్ కమిషనర్‌ని జిల్లా కలెక్టర్ ఆదేశించారు .కార్యక్రమంలో ఆర్డీఓ మధులత, మున్సిపల్ కమిషనర్ యశ్వంతరావు, టిడ్కో అధికారులు, మున్సిపల్ అధికారులు , లబ్ధిదారులు పాల్గొన్నారు.



# సంక్షేమాన్ని.. ఇంటింటికి వివరించండి

## పదో వార్డు సమీక్ష సమావేశంలో ఎమ్మెల్యే కన్నా

**సత్తెనపల్లి, మేజర్ న్యూస్:** ఈ 16 నెలల్లో కూటమి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రతి ఇంటికి అందించాల్సిన బాధ్యత ప్రజాప్రతినిధులు, నాయకులు, అధికారులదేనని శాసనసభ్యులు కన్నా లక్ష్మీనారాయణ అన్నారు. గురువారం ఆయన పట్టణంలోని పదో వార్డు నాయకులు, అధికారులతో సమీక్ష– సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వార్డులలో పారిశుధ్యం మెరుగుపడేందుకు అధికారులు దృష్టి సారించాలన్నారు. ప్రజా ప్రతినిధులు నాయకులు అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండాలన్నారు.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాదిన్నర కాలంలోనే రెండు కోట్ల రూపాయలతో వార్డులో అభివృద్ధి పనులు చేసామన్నారు . అందరూ సమిష్టిగా కృషి చేసి ప్రతి వార్డును అభివృద్ధి పదం వైపు నడిపించాలన్నారు సచివాలయానికి వచ్చే ప్రజలతో మర్యాదపూర్వకంగా అధికారులు వ్యవహరించి వారికి అవసరమైన ధ్రువీకరణ పత్రాలు సకాలంలో అందించాలని ఆదేశించారు. నాయకులు దరువూరి నాగేశ్వరరావు, పార్టీ రాష్ట్ర, జిల్లా, స్థానిక నాయకులు, కౌన్సిలర్లు తదితరులు ఉన్నారు.

# జగన్ గుట్టును బయటపెట్టింది గూగులే

మొదటి పేజీ తరువాయి

నిన్నటి వరకు దుష్ప్రచారం చేసి... ఇప్పుడు తమవల్లే డేటా సెంటర్ విశాఖకు వచ్చిందన్నట్లుగా బిల్డప్ ఇవ్వడం చూస్తుంటే ఇంతకంటే దిక్కుమాలినతనం మరోకటి ఉంటుందా? మోహన్ కృష్ణ ఆగ్రహం వ్యక్తం చేశారు. చాదస్తపు మొగుడు చెబితే వినడు గిల్లితే ఏడుస్తాడు అనే విధంగా జగన్ వ్యవహారశైలీ ఉందని, అప్పట్లో కీయా కార్ల కంపెనీ ఏపీకి తెచ్చింది తన తండ్రేనన్నారు... ఇప్పుడు గూగుల్ తానే తెచ్చానంటూ చెప్పుకుంటున్నారు. జగన్ చెప్పే అబద్ధాలకు అంతే లేకుండా పోతుంది. విశాఖలో వస్తుంది గూగుల్ డేటా సెంటర్ కాదు... ఆదానీ డేటా సెంటర్ అని, విశాఖలో పెట్టుబడి పెడుతుంది గూగుల్ కాదు.. ఆదానీ... ఆదానీ కూడా 2019లో చంద్రబాబునాయుడు తేలేదు, తామే 2021లో తెచ్చామని జగన్ చెప్పడం చూస్తుంటే ఆయనలోని పిచ్చి ముదిరి పాకాన పడిందనే విషయం అర్థమౌతుంది. జగన్‌ను ఉన్న పళంగా పిచ్చి ఆసుప్రతికి తరలించి మంచి వైద్యం చేయించాలి లేదంటే ఈ దేశానికి స్వతంత్రం కూడా తనవల్లే వచ్చిందనే విధంగా మాట్లాడినా ఆశ్చర్యపోవాల్సిన అవసరం లేదు. రాష్ట్రానికి పెట్టుబడులు రాకుండా చేసి... సొంత కంపెనీల ద్వారా మద్యం సరఫరా చేయించి ప్రజాధనాన్ని గుటుక్కున మింగిన వ్యక్తి గూగుల్ తెచ్చారా..? డేటా సెంటర్ అంటే దానికేం సీన్ లేదు.. అదో గొడౌన్ మాత్రమేనని సాక్షిలో రాయించిన జగన్... మళ్లీ దాన్ని తెచ్చిందీ తానేనని చెప్పుకోవడం సిగ్గుచేటు. విశాఖకు గూగుల్ రావడాన్ని వైసీపీ తప్పా అందరూ స్వాగతిస్తున్నారు. గూగుల్‌లో 6093 అని కొడితే జగన్‌రెడ్డి జైలు జీవితం మొత్తం బయటకొస్తోంది. గూగుల్ టేకవుట్ టెక్నాలజీ ద్వారా వైఎస్ వివేకానందరెడ్డిని హత్య చేసిన వారిని సీబీఐ గుర్తించింది. జగన్‌రెడ్డి అండ్ కో గుట్టురట్టు చేసిందని గూగుల్‌పై కోపం పెంచుకొని ఉంటారు. రాజా ఆఫ్ కరప్షన్ అని కొట్టినా జగన్ చరిత్రనే గూగుల్ చూపిస్తోంది. తండ్రిని అడ్డుపెట్టుకుని వేల కోట్లు దోపిడీ చేసిన అవినీతి చరిత్ర బయటకు వస్తోంది. అందుకనే గూగుల్ అంటేనే కడుపుమంటతో జగన్ అండ్ కో రగిలిపోతున్నాడు. ఐదేళ్ల తన పాలనలో కల్తీ మద్యం అమ్మి రూ.3,500 కోట్లు దోచుకున్నాడు. ఆ అవినీతి బండారాన్ని కప్పిపెట్టేందుకు నకిలీ మద్యం కేసును కూటమి ప్రభుత్వంపై నెట్టే ప్రయత్నం చేస్తున్నాడు. కల్తీ మద్యం తయారీకి అద్యుడు జగన్, వైసీపీ నేతలే. సెప్టెంబర్ 24న ఆఫ్రికా వెళ్లేందుకు టికెట్ బుక్ చేసుకున్న జనార్ధన్‌రావును.. 23న జోగి రమేష్ ఇంటికి పిలిపించుకోవడం అనుకోకుండా జరిగింది కాదు. జోగి రమేష్, జనార్ధన్‌రావు చిన్ననాటి స్నేహితులు, కల్తీ మద్యం వ్యాపారానికి వీళ్లిద్దరి ప్రణాళికే ఆధారం. రెడ్డీస్ గ్లోబల్ ఇండస్ట్రీస్ పేరుతో ఆఫ్రికాలో కల్తీ మద్యం వ్యాపారం నిజం కాదా? కల్తీ మద్యం తయారీ కంపెనీని కామెరూన్ ప్రభుత్వ మంత్రి సీజ్ చేసిన విషయం నిజం కాదా? వైఎస్ సునీల్ రెడ్డి, వైఎస్ అనిల్ రెడ్డి.. జగన్ బినామీలు కాదా?. కూటమి ప్రభుత్వం కల్తీ మద్యం వ్యవహారాన్ని సీరియస్ గా తీసుకుంది. ఈ వ్యవహారంతో ఎవరికి సంబంధం ఉన్నా చట్టపరమైన చర్యలు తప్పవు. కూటమి ప్రభుత్వ పాలనలో ప్రజల ఆరోగ్యం, భద్రత పట్ల పూర్తి ప్రాధాన్యత ఇస్తుంది. వైసీపీ నేతలు చేస్తున్న అబద్ధపు ప్రచారానికి ప్రజలు మోసపోవద్దు.' అని మోహనకృష్ణ కోరారు.

# రేపు చీఫ్ విప్ జీవీ ప్రజాదర్బార్

**వినుకొండ మేజర్ న్యూస్ :** ప్రజల సమస్యల పరిష్కారానికై శుక్రవారం ప్రభుత్వ చీఫ్ విప్ కార్యాలయలో 'ప్రజాదర్బార్' నిర్వహిస్తున్నట్లు కార్యాలయ వర్గాలు గురువారం ఒక ప్రకటనలో తెలిపాయి. ప్రభుత్వ చీఫ్ విప్, సీనియర్ శాసనసభ్యులు జీవి ఆంజనేయులు ముఖ్య అతిధులుగా హాజరవుతున్నట్లు తెలిపారు. ఉదయం 09.30 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు ప్రజల నుంచి వినతులు స్వీకరిస్తారని వెల్లడించారు. ఈ సందర్భంగా సమస్యలు ఉన్నవారు నేరుగా చీఫ్ విప్ జీవీని కలసి సమస్యలు వివరించవచ్చని ఆయన కార్యాలయం ప్రతినిధులు సూచించారు. వినుకొండ పట్టణంతో పాటు నియోజకవర్గంలోని 5 మండలాల నుంచి ప్రజలు ప్రజాదర్బార్ కు తరలివచ్చి ఈ అవకాశం సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రతి ఒక్కరి వద్ద విజ్ఞాపన పత్రాలు చీఫ్ విప్ జీవి స్వయంగా స్వీకరించి సాధ్యమైనంత మేరకు తక్షణమే పరిష్కారాలు చూపిస్తారని పేర్కొన్నారు. మిగిలిన వాటికి వినతుల ద్వారా వచ్చే సమస్యలు ఇక్కడి నుంచే విభాగాల వారీగా విభజించి సంబంధిత శాఖలకు పంపి పరిష్కారానికి కృషి చేస్తారన్నారు.

# భారీ వర్షాలు.. అప్రమత్తమైన అధికారులు



మొదటి పేజీ తరువాయి

సమయంలో చేపడుతున్న కార్యక్రమాలను వివరించారు. కాలువలలో ప్లాస్టిక్ వంటి వ్యర్థాలు మురుగు నీటి పారుదలకు ఆటంకం కలుగజేయకుండా 82 ప్రదేశాల్లో మెష్ లను ఏర్పాటు చేశామన్నారు. జలవనరుల శాఖ పర్యవేక్షక ఇంజనీర్ వెంకట రత్నం – బుడంపాడు కాలువ నీటి పారుదల వ్యవస్థను వివరించారు. ఎర్రవాగు, కంతేరు, కోటెళ్లవాగులకు ఆగస్టులో కురిసిన వర్షాలకు రహదారులపైన నీరు ప్రవహించిందన్నారు. కంతేరు, కొప్పర, ఖాజా, కాకాని, జాతీయ రహదారిపై నుండి గుంటూరు చానెల్ కు నీటి ప్రవాహం వస్తుందని, దాని నుండి గుంటూరు నల్లాకు ప్రవాహం వస్తుందని నంబూరు గ్రామస్తులు తెలిపారు. గ్రామంలో కనీసం ఒక బ్రిడ్జిని ఎత్తుగా నిర్మించాల్సిన అవసరం ఉందని వివరించారు. కాలువలోకి నీటి ప్రవాహం వెళ్ళే మార్గంలో కొన్ని ఆక్రమణలు ఉన్నాయని వాటిని తొలగించి నంబూరి కాలువలోకి నీరు పారుటకు ఒక కిలో మీటరు మేర కాలువను నిర్మించాలని కోరారు. గ్రామం మధ్యలో ఉన్న గుంటూరు చానెల్ రెండు వైపుల గట్టులను బలోపేతం చేయాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. జాతీయ రహదారి నుండి తాడికొండ రహదారిలో ఎక్కువ వర్షాలు కురిస్తే కంతేరు రోడ్ అండర్ బ్రిడ్జి వద్ద దాదాపు 15 అడుగుల మేర నీరు నిలుస్తుందని గ్రామస్తులు తెలిపారు. ఎర్రవాగు ప్రవాహం తీవ్రంగా ఉంటుందని, ఆగస్టులో కురిసిన వర్షాలకు నిలువెత్తు నీటితో రహదారి మునిగిందన్నారు. కార్యక్రమంలో నగర పాలక సంస్థ ముఖ్య పట్టణ ప్రణాళిక అధికారి రాంబాబు, పర్యవేక్షక ఇంజనీర్ సుందరరామి రెడ్డి, రెవిన్యూ డివిజనల్ అధికారి శ్రీనివాస రావు, తదితరులు పాల్గొన్నారు.



## వర్షాల పట్ల అప్రమత్తంగా ఉండండి: కృతిక శుక్ల

నరసరావుపేట మేజర్ న్యూస్: జిల్లాలో రానున్న మూడు రోజులు గా కురుస్తున్న.భారీ వర్షాల నేపథ్యంలో అధికారులు ,ప్రజలు అప్రమత్తంగా ఉండాలనీ జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా కోరారు. ప్రజల కోసం కలెక్టరేట్‌లో కంట్రోల్ రూమ్ (08647 252999) ఏర్పాటు చేశామని, శిథిలావస్థలో ఉన్న గృహలలోని వారు అప్రమత్తంగా ఉండాలనీ, వర్షంలో విధ్యుత్ స్తంభాలను తాకరాదనీ ఆమె తెలిపారు.అత్యవసర పరిస్థితుల్లో ప్రజలు కంట్రోల్ రూమ్ కు కాల్ చేయవచ్చని ప్రజలకు జిల్లా కలెక్టర్ సూచించారు.



## పునరావాస కేంద్రాలకు వెళ్లేందుకు సిద్ధంగా ఉండాలి: పులి శ్రీనివాసులు

**గుంటూరు మేజర్** లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలనీ కమిషనర్ పులి శ్రీనివాసులు అన్నారు. వర్షం నీటి వలన ముంపుకు గురయ్యే ప్రాంతాల ప్రజలు జిఎంసి పునరావాస కేంద్రాలకు వెళ్లేందుకు సిద్ధంగా ఉండాలి. ఒరిగిన, పెద్ద చెట్ల కింద వాహనాలు పెట్టవద్దని, వర్షానికి చెట్ల కింద నిలబడ వద్దని సూచించారు. ఇప్పటికే వర్షాల వలన నగర ప్రజలు ఇబ్బంది పడకుండా జిఎంసి నుండి తీసుకోవాల్సిన చర్యలపై అధికారులతో తెలికాన్ఫరెన్స్ నిర్వహించామనన్న కమిషనర్ నగర ప్రజలు వర్షం వలన ఏ సమస్య ఎదురైనా తక్షణం జిఎంసి కాల్ సెంటర్ 08632345103కి తెలియ చేస్తే తగిన చర్యలు తీసుకోవాడానికి సిబ్బంది సిద్ధంగా ఉంటారన్నారు.

## జాగ్రత్తగా ఉండాలి

**నకరికల్లు మేజర్ న్యూస్:** నకరికల్లు మండలంలో ప్రజలు జాగ్రత్తగా ఉండాలని నకరికల్లు తహశీల్దారు కె.పుల్లారావు తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారీ వర్షాలు, వలన పిడుగులు పడే అవకాశాలు ఉన్నాయి అని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు.వాతావరణ శాఖ పిడుగులతో కూడిన భారీ వర్షాలు పడే అవకాశాలు ఉన్నాయని తెలిపినట్లు ఆయన చెప్పారు. కావున మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, రైతులు చేలల్లో కరెంటు మోటార్స్ దగ్గరికి ఈ వర్షాల్లో వెళ్లకూడదని అలాగేరోజు వారి కూలీలు వెళ్లే వాళ్లు వర్షం వచ్చేటప్పుడు మెరుపులు ఉరుములు ఉన్నప్పుడు చెట్ల క్రిందకు వెళ్ళవద్దని తెలిపారు.అత్యవసర పరిస్థితులలో



మాత్రమే బయటకు రావాలని అలాగే తడిచిన గోడలు వద్ద ఉండొద్దని కరెంటు స్తంభాలు పట్టుకోకూడదని ఎలాంటి పరిస్థితుల్లో అయినా ఈ వర్షాకాలంలో చాలా జాగ్రత్తగా ఉండాలని మండల ప్రజలకు ఆయన తెలిపారు.

# సమయపాలన విద్యార్థుల ప్రగతికి సోపానం




**గుంటూరు, విద్య మేజర్ న్యూస్:** సమయపాలన పాటిస్తూ చదువుకునే విద్యార్థుల భవిష్యత్తు బాగుంటుందని యూత్ సిరీస్ డిపార్ట్మెంట్ మేనేజర్ రాధిక అన్నారు. గుంటూరు సంతోష్ నగర్ నందు గల క్రిస్టియన్ ఉమెన్స్ డిగ్రీ, ఒకేషనల్ కళాశాల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వ్యక్తిగత సామర్థ్యం సూచనలు కార్యక్రమానికి రాధిక ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. నేటి యువత ప్రధానంగా సెల్ఫోన్ వాడకానికి అలవాటు పడితప్పు దోవ పడుతున్నారని,దానివలన సమయానికి విలువ ఇవ్వలేకపోతున్నారని ఆమె పేర్కొన్నారు. విద్యార్థులు ముఖ్యముగా సమయాన్ని ఎలా సద్వినియోగం చేసుకోవాలో తెలుసుకొని మెదడుకు పదును పెట్టి ప్రణాళిక బద్ధంగా చదువుకుని విజయాన్ని సాధించాలని ఆమె విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో ఎంటర్ ట్రైనర్,మోటివేషనల్ స్పీకర్ పావని మాట్లాడుతూ జీవితంలో విద్యార్థి దశ ఒక భాగమని,విద్యార్థికి సమస్యలు చదువు మార్కులని అటువంటి సమస్య ఒత్తిడి లేకుండా ఉపాధ్యాయులు చెప్పే పాఠాలను శ్రద్ధగా విని అర్థం చేసుకోవటం ద్వారా ఉన్న విషయం నేరుగా మెదడుకు చేరుతుందని అది ఎప్పటికీ గుర్తుండిపోతుందని, అటువంటి ఆచరణలతో చదువుకుంటే విద్యార్థులు ప్రగతిసాధించిన కళాశాలల యాజమాన్యం కీర్తి తల్లిదండ్రుల సంతోషమునకు కారకులవుతారని, కళాశాలలో ఉపాధ్యాయులు చెప్పే పాఠాలు శ్రద్ధగా విని జీవితాల్లో ఆశయంతో విజయం వైపు పయ నించాలని విద్యార్థులను ఆమె కోరారు. కార్ప్ కళాశాలల కరస్పాండెంట్ ఎం సత్యవాణి మాట్లాడుతూ మా కళాశాలలోని విద్యార్థులకు చదువుతో పాటు సామాజిక నైతిక విలువల గూర్చి బోధిస్తామని అందువల్లనే మా కళాశాల విద్యార్థులు మంచి ఫలితాలు సాధించగలుగుతున్నారని ఆమె అన్నారు. కార్యక్రమంలో కార్ప్ డిప్యూటీ డైరెక్టర్ అనిత,కళాశాల ప్రిన్సిపల్ ప్రశాంతి,అధ్యాపకులు సరోజిని, జ్యోతి, స్వప్న విద్యార్థులను పాల్గొన్నారు.



## స్కానింగ్ సెంటర్లు నిబంధనలు పాటించాలి

**సత్తెనపల్లి, మేజర్ న్యూస్:** డివిజన్ ఇంచార్జి, వైద్యాధికారి డాక్టర్ ధర్మ సింగ్ శాస్త్రి ఆధ్వర్యంలో సత్తెనపల్లి ఏరియా వైద్యశాలలోని స్కానింగ్ కేంద్రంలో గురువారం ఆకస్మిక తనిఖీ జరిగింది. పి సి పి ఎన్ డి టి చట్టప్రకారం పాటించాల్సిన నిబంధనలు, రికార్డులు పరిశీలించారు. గత గత కొన్ని రోజులుగా డివిజన్ ఇంచార్జ్ డాక్టర్ ధర్మ ఆధ్వర్యంలో అమరావతి, అచ్చంపేట, సత్తెనపల్లి లోని పలు గవర్నమెంట్ మరియు ప్రైవేట్ స్కానింగ్ కేంద్రాల్లో ఆకస్మిక తనిఖీలు జరిగాయి. ఆయన మాట్లాడుతూ స్కానింగ్ కేంద్రాలు చట్ట ప్రకారం అన్ని నియమాలు పాటించాలన్నారు. తనిఖీల్లో వైద్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## చికిత్స పొందుతూ గుర్తు తెలియని వ్యక్తి మృతి



**గుంటూరు క్రైమ్ మేజర్ న్యూస్:** గుర్తు తెలియని వ్యక్తి చికిత్స పొందుతూ మృతిచెందినట్లు లాలాపేట ఎస్ఐ బాల నాయక్ తెలిపారు. నల్లచెరువు ప్రాంతంలో అపస్మారక స్థితిలో ఉన్న వ్యక్తిని గుర్తించిన స్థానికులు బుధవారం రాత్రి పోలీసులకు సమాచారం అందించినట్లు చెప్పారు. చికిత్స నిమిత్తం గుంటూరు ప్రభుత్వ ఆస్పత్రికి తరలించగా గురువారం మృతి చె%శీ%దినట్లు చెప్పారు. వ్యక్తి వివరాల కోసం స్థానికంగా విచారించినా ఎటువంటి సమాచారం లభించలేదన్నారు. మృతి చెందిన వ్యక్తి వయస్సు 32 ఏళ్లు ఉండవచ్చున్నారు. మృతదేహం గుంటూరు ప్రభుత్వ ఆస్పత్రి మార్చురీలో ఉందన్నారు. మృతుని ఆచూకీ తెలిసినవారు లాలాపేట పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు. లాలాపేట ఎస్ఐ 8688831314 నెంబర్ కు వివరాలు తెలియచేయాలని కోరారు.




## అంతిమ సంస్కారం కోసం ఉచిత వాహనం

**డ్రైవర్ వేతనం చెల్లిస్తామన్న వేద సీడ్స్**

**గుంటూరు సిటీ మేజర్ న్యూస్ :** పేదల అంతిమ సంస్కారం కోసం శ్రీ విజేతా సేవా సమితి ఉచిత నూతన వాహనం ఏర్పాటు చేసింది. బిజెపి స్టేట్ చీఫ్ స్పోక్స్ పర్సన్ వల్లూరి జయప్రకాష్ నారాయణ, వేద సీడ్స్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ తులసీ ధర్మ చరణ లు ప్రారంభించారు. గురువారం జరిగిన కార్యక్రమానికి శ్రీ విజేత సేవా సమితి అధ్యక్షులు చెరుకూరి శ్రీహరి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా వేద సీడ్స్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ధర్మ చరణ మాట్లాడుతూ అంతిమ సంస్కార ఉచిత వాహనం ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. వాహన డ్రైవర్ నెలవారి జీతం తమ సంస్థ ద్వారా చెల్లిస్తామని హామీ ఇచ్చారు. వల్లూరి జయప్రకాష్ నారాయణ మాట్లాడుతూ అంతిమ సంస్కారాలు చేయలేని పేద వారి అంతిమ సంస్కార ఖర్చులు తామే చెల్లిస్తామని తెలిపారు. సమితి అధ్యక్షులు శ్రీహరి మాట్లాడుతూ శ్రీ విజేత సేవా సమితి భవన నిర్మాణానికి జయప్రకాష్ ఆర్థిక సహాయం ప్రకటించడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో జనసేన ఉమ్మడి జిల్లా ఉపాధ్యక్షులు అడప మాణిక్యాల రావు, 31 వ డివిజన్ జనసేన అధ్యక్షులు షేక్ మధులాల్, బిజెపి ప్రధాన కార్యదర్శి బాదం శ్రీనివాస్ రావు, పాండురంగారావు, రమణ మూర్తి తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి కుటుంబానికి సొంతిల్లు
# కూటమి ప్రభుత్వం లక్ష్యం

**నరసరావుపేట మేజర్ న్యూస్ :** నరసరావుపేట మున్సిపల్ పరిధిలోని 217 టిట్కో గృహాలను లబ్ధిదారులకు స్వాధీనం చేసే కార్యక్రమం గురువారం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు ముఖ్య అతిథిగా పాల్గొని, ఈ ప్రాజెక్టు విజయవంతం కావడంలో తన నిబద్ధతను ప్రదర్శించారు. పల్నాడు జిల్లా కలెక్టర్ కృత్తిక శుక్లా, ఉమ్మడి కూటమి నేతలు, కార్యకర్తలు, మరియు లబ్ధిదారులు భారీ సంఖ్యలో ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వం టిట్కో గృహాల ప్రాజెక్టును నిర్లక్ష్యం చేసి, లబ్ధిదారుల పేర్లను మార్చడం వంటి అక్రమాలకు పాల్పడిందని విమర్శించారు. “ఉమ్మడి కూటమి ప్రభుత్వం గడిచిన 16 నెలల్లో టిట్కో గృహ సముదాయాన్ని అత్యంత సుందరంగా తీర్చిదిద్దింది. సీసీ రోడ్లు, సబ్‌స్టేషన్, డ్రైనేజీ, మరియు పరిశుభ్రత వంటి సౌకర్యాలను కల్పించాము. గతంలో అసాంఘిక శక్తులకు నిలయంగా ఉన్న ఈ గృహాలను నివాసయోగ్యంగా మార్చాము,” అని ఆయన తెలిపారు నవంబర్ 2025లో మిగిలిన గృహాలను కూడా లబ్ధిదారులకు అందజేస్తామని, కోర్టు కేసుల్లో ఉన్న 270 గృహాల విషయంలో కూడా త్వరలోనే పరిష్కారం చూపి వాటిని స్వాధీనం చేస్తామని హామీ ఇచ్చారు. “ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 16 నెలల్లో రాష్ట్రంలో ప్రశాంత వాతావరణం నెలకొంది. సంక్షేమం మరియు అభివృద్ధిని సమన్వయం చేస్తూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ రాష్ట్రాన్ని ముందుకు తీసుకెళ్తున్నారు అని ఆయన పేర్కొన్నారు.




## దొంగతనం కేసులో వ్యక్తి అరెస్ట్



**గుంటూరు క్రైమ్ మేజర్ న్యూస్:** పట్టాభిపురం పోలీస్ స్టేషన్ పరిధిలో సెల్ ఫోన్స్ కేసులో ముద్దాయిని బుధవారం రాత్రి అరెస్టు చేసినట్లు పట్టాభిపురం సిఐ గంగా వెంకటేశ్వర్లు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. నల్లపాడు పోలీస్ స్టేషన్ వెనుక,టిడ్కో ఇల్లు అడవి తక్కెళ్ళపాడుకు చెందిన నంబూరి రాజకుమార్ పై గతంలో స్నేహితులతో కలిసి దొంగతనాల అనేక పోలీస్ స్టేషన్లలో పలు కేసులలో జైలుకు వెళ్లాడని తెలిపారు. బుధవారం రాత్రి అరెస్టు చేసి అతను వద్ద నుండి వెంకటేశ్వర స్వామి బంగారు ఉంగరం, వెండి ఉంగరం, బంగారు పోగులు జత, వెండి పట్టీలు, మూడు మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నట్లు సి ఐ పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎస్ ఐ మారెళ్ళ రాజ్ కుమార్, ఏ ఎస్ ఐ లు ఆర్ యేసు రత్నం, ఎం ఆంటోనీ, హెడ్ కానిస్టేబుల్ నరసింహ రావు, కానిస్టేబుల్ వై మాణిక్యరావు పాల్గొన్నారు.

## ప్రైవేట్ హాస్పిటల్ ఆరోగ్యశ్రీ బిల్లులను
# తక్షణమే విడుదల చేయాలి



**నరసరావుపేట మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ఆరోగ్యశ్రీ ఉన్న హాస్పటల్ బిల్లులు విడుదల చేయక పోవడం వల్లగత పది రోజులుగా ఆరోగ్య సేవలను నిలిపివేయడం జరిగిందని దీనిపైన వెంటనే ఆరోగ్య శాఖ మంత్రివర్యులు చొరవ తీసుకొని రావలసినటువంటి బాకాయలను వెంటనే విడుదల చేయాలని ఆపరేషన్స్ సేవలను వెంటనే పునరుద్ధరించాలని సిపిఐ పల్నాడు జిల్లా సహాయ కార్యదర్శి కాసా రాంబాబు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఆరోగ్యశ్రీ కార్డు ఉన్న ఆపరేషన్ నిలుపుదల చేయడం వల్ల పేద ప్రజలుఇబ్బందులు పడుతున్నారని దీని మీద చొరవ తీసుకొని నిధులు వెంటనే విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు లే పక్షాన సిపిఐ ఆధ్వర్యంలో ఆందోళన నిర్వహిస్తామని వారు తెలిపారు.

# సమాజంలో విద్య జీవితాలను మార్చే శక్తి



**గుంటూరు సిటీ మేజర్ న్యూస్ :** సమాజంలో విద్య అనేది జీవితాలను మార్చే శక్తి అని ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ ప్రతిభావంతులైన విద్యార్థులు ముందుకు సాగేందుకు సహకరించటం మనందరి బాధ్యతని పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్ళా మాధవి అన్నారు. గుంటూరు మెడికల్ కళాశాలలో ఎంబీబీఎస్ మొదటి సంవత్సరం చదువుతున్న విద్యార్థిని తేజస్వినికి పాఠ్యపుస్తకాలు, ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే తేజస్విని వంటి విద్యార్థులు వైద్యరంగంలో రాణించి సమాజానికి సేవ చేయాలి” అని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఇటువంటి బృహత్తర కార్యక్రమానికి పూనుకున్న గుంటూరు పరుచూరి వీర రాఘవులు సేవా సంఘం వారు పుస్తకాల కొనుగోలుకు రూ.10 వేలు, ఇతర అవసరాల కోసం రూ.5 వేలు మొత్తంగా రూ.15 వేలును విద్యార్థినికి అందించటం అభినందనీయమన్నారు.ంసేవా సంఘం అధ్యక్షులు పరుచూరి సంజీవరావు మాట్లాడుతూ ఎమ్మెల్యే గళ్ళా మాధవి నాయకత్వంలో రాబోయే రోజుల్లో తేజస్విని విద్యాభ్యాసానికి అవసరమయ్యే అన్ని ఖర్చులను భరిస్తామని విద్యారంగంలో ఇలాంటి సహాయం కొనసాగుతుందన్నారు. కార్యక్రమంలో షేక్ చాంద్, ఖర్జూర శ్రీను, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రగతి పథం వైపు సత్తెనపల్లి

**తాలూకా సెంటర్లో బస్ షెల్టర్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే కన్నా**





**సత్తెనపల్లి , మేజర్ న్యూస్ :** గత ఐదేళ్ల కాలంలో అభివృద్ధికి దూరంగా ఉన్న సత్తెనపల్లి ని ప్రగతి పదం వైపు నడిపిస్తున్నామని మాజీ మంత్రి, శాసనసభ్యులు కన్నా లక్ష్మీనారాయణ అన్నారు. గురువారం తాలూకా సెంటర్లో హైదరాబాద్ కు చెందిన రెయిన్బో అడ్వర్టైజింగ్ అవుట్ డోర్ మీడియా అనే సంస్థ ద్వారా ఏర్పాటు చేయించిన బస్ షెల్టర్ ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా కన్నా మాట్లాడుతూ మున్సిపాలిటీలో నిధులు లేమి కారణంగా ప్రకటనల ద్వారా ఆదాయం సేకరించే విధంగా ప్రైవేటు సంస్థతో బస్ షెల్టర్ ను ఏర్పాటు చేయించామన్నారు. దీని నిర్వహణ కూడా ఆ సంస్థ చూస్తుందని వివరించారు. చుట్టుపక్కల నుంచి వచ్చే ఎంతోమంది ప్రయాణికులకు ఈ బస్సు షెల్టర్ ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని వివరించారు. ఈ నిర్మాణం పట్ల ప్రజలందరిలోనూ హర్షం వ్యక్తం అవుతుందని ఆయన పేర్కొన్నారు. ఈ బస్సు సెంటర్లో అసాంఘిక కార్యక్రమాలు జరగకుండా చూసుకోవాలని పోలీసులకు ఆయన సూచించారు. కార్యక్రమంలో నాయకులు దరువూరి నాగేశ్వరరావు ,పార్టీ ప్రజాప్రతినిధులు, కౌన్సిలర్లు, మున్సిపల్ ,ఆర్ టి సి అధికారులు తదితరులున్నారు.



# విజయ్ బాబులు పరామర్శించిన ధూళిపాళ్ల

**పెదకాకాని మేజర్ న్యూస్ :** పెదకాకాని మండలం పెదకాకాని గ్రామం అంబేద్కర్ నగర్ ఏరియాకు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు చిరుమావిళ్ళ విజయ్ బాబు ఆరోగ్యం బాగోలేక హాస్పటల్లో చూపించుకోని ఇంటికి రాగా ఈ విషయం తెలుసుకున్న పొన్నూరు నియోజకవర్గ శాసనసభ్యులు ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ విజయబాబు ఇంటికి వెళ్లి అనారోగ్యంనకు కారణాలు తెలుసుకొని ఆరోగ్యం పట్ల శ్రద్ధగా ఉండాలి అని చెప్పినారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు వలివేటి మురళితోపాటు పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# తూర్పు నియోజకవర్గ నూతన కల్చరల్ కమిటీని అభినందించిన ఎమ్మెల్యే నసీర్

**గుంటూరు మేజర్ న్యూస్ :** రాష్ట్రంలో కళలను అత్యంత ప్రోత్సాహం అంస్తున్నామని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే, అసెంబ్లీ లెజిస్లేటివ్, వెల్ఫేర్ కమిటీ చైర్మన్ నసీర్ అన్నారు. గుంటూరు తూర్పు నియోజకవర్గం కల్చరల్ నూతన కమిటీని గురువారం స్థానిక తూర్పు శాసనసభ్యుల వారి కార్యాలయంలో ఎమ్మెల్యే అభినందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నసీర్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ కళాకారులకు పుట్టినిల్లని తెలిపారు. కళలను ప్రోత్సహించడంలో సీఎం చంద్రబాబు నాయుడు ముందుంటారని తెలిపారు. గుంటూరు తూర్పు నియోజకవర్గంలో కళాకారులకు తాము అండగా నిలుస్తామని స్పష్టం చేశారు. కల్చరల్ కమిటీ నూతన అధ్యక్షుడుగా డీ వెంకటేశ్వరరావు, వైస్ ప్రెసిడెంట్ గా కె సురేష్, జనరల్ సెక్రటరీలుగా బి బాల సుబ్రహ్మణ్య చారి, ఆర్గనైజింగ్ సెక్రటరీగా పి విజయ కుమారి, డి పూర్ణచంద్ర శాస్త్రి, సెక్రటరీలుగా వై కిషోర్ శర్మ, సిహెచ్ మీనా కుమారి, అఫీషియల్ స్పోకెన్ పర్సన్ గా డి మనోజ్ఞ, సోషల్ మీడియా కోఆర్డినేటర్ గా వి మల్లికార్జున చారి నియమితులయ్యారు.



# టోరీ రేడియో తారామణిహారం స్పెషల్ లైవ్ షోకు తెనాలి యువకుడు



**తెనాలి, మేజర్ న్యూస్:** పిట్ట కొంచం మూత ఘనం అన్న సామెత నిజం చేశారు తెనాలికి చెందిన పిల్లి సిద్ధార్థ్ శ్రీవాస్సవ. ఐతానగర్ కు చెందిన పిల్లి రాజకుమార్, ప్రియ మానస దంపతుల కుమారుడే సిద్ధార్థ్. మన కళ్ళ ముందే ఎన్నో వండర్స్ జరుగుతూ ఉంటాయి. సర్ప్రైజ్.. అద్భుతం.. మహా అద్భుతం..ఎన్ని అద్భుతాలు చూసాం మనం. అద్భుతాలు, వింతలు, విడ్డూరాలు గురించి మన పెద్దలు చెప్తే విన్నాం. అలాంటి అద్భుతశ్య అద్భుతః నేను మీకు తెలిపేది. 12 ఏళ్ల వయసులో 7వ తరగతి చదువుతున్న ఓ బాబు మొట్ట మొదటి సారి సాఫ్ట్వేర్ ఇంజనీర్ అయ్యాడు. ఆ బాబు జీతం రూ. 25 వేలు. కాస్త 5 ఏళ్ల వయసు దాటి 17 ఏళ్లు రాగానే ఆ బాల మేధావి డేటా సైంటిస్ట్, బెంగుళూరు లోని ఏఐ అండ్ ఎంఎల్ ఇంజనీర్ అండ్ డాటా సైంటిస్ట్ గా జాబ్ చేస్తున్నాడు. ఇప్పుడు ఆ బుజ్జి బుర్రలో ఎన్ని సాఫ్ట్వేర్ డ్రైవ్స్, చిప్స్, ప్రాజెక్ట్స్ వర్క్స్, సి 2 జావా ట్రిబుల్ ఐ టీ లు ఉన్నాయో కదా. ఆ అపర చాణుక్యుడే పిల్లి సిద్ధార్థ్ శ్రీవాత్సవ. పువ్వు పుట్టగానే పరిమళించినట్లు సిద్ధార్థ్ పుట్టడం పుట్టడం తోనే కంప్యూటర్ సిస్టమ్ పట్టుకున్నాడు. తన లేత లేత చేతులతో ఆపరేటింగ్ స్టార్ట్ చేశాడు. 12 ఏళ్ల బాలుడికి ఇన్ని తెలివి తేటలా మేము నమ్మం అంటూ దేశంలోని కంప్యూటర్ మేధావులు అందరూ సమావేశమై ఓ రెండు గంటలు సిద్ధార్థ్ పై ప్రశ్నల వర్షం కురిపించారు. అన్నిటికి చిరునవ్వుతో సమాధానం చెప్పి మేధావుల సన్మానాలు, అభినందనలు , ప్రశంసలు పొందాడు. సిద్ధార్థ్ శుక్రవారం మన టోరీ రేడియో తారామణిహారం స్పెషల్ లైవ్ షో విశిష్ఠ అతిథి ఈ బాల మేధావి శ్రోతలకు సాఫ్ట్వేర్ ప్రియులకు ఇది చక్కటి అవకాశ వేదిక టోరీ రేడియో తారామణిహారం. సాయంత్రం 5:30 నుంచి 6:30 దాకా, అలాగే శనివారం మధ్యాహ్నం 01:30 నుంచి 02:30 వరకు తెలుగు తేజం , మేధో శిఖరం , భారతీయ కీర్తి బావుటా మాస్టర్ మైండ్ సిద్ధార్థ్ శ్రీవాత్సవ తో లైవ్ లో మాట్లాడవచ్చు. ఇది టోరీ రేడియో శ్రోతలకు అందిస్తున్న మహదవకాశం. తెలుగు వాడిని సాటి తెలుగువాడు ఆప్యాయంగా పలకరించడం ఓ సంస్కృతి, సంస్కారంగా అలవాటు చేసుకుందాం. సభ్య సమాజం అభినందించేలా మన అభినందించేలా మన చిరంజీవి సిద్ధార్థ్ శ్రీవాత్సవ తో మాట్లాడుకుందాం.

# ఆడపడుచులకు పసుపు కుంకుమ వితరణ



**వినుకొండ మేజర్ న్యూస్:** అతి పురాతనమైన కొండమెట్ల వద్ద వేంచేసియున్న శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం నిచ్చన్నదాన ప్రధాన సేవకులు జాజుల మాల్యాద్రి ఆధ్వర్యంలో కార్తీక మాసం రెండవ రోజున భగిని హస్త భోజనం ను నిర్వహించారు. లక్ష్మీనరసింహస్వామి ఆడపడుచులకు దేవస్థాన సాంప్రదాయం లతో మహిళా భక్తులందరికీ పసుపు కుంకుమ అమ్మవారి ప్రసాదంగా అన్నాచెల్లెళ్లకు అనుబంధంగా నిర్వహించే భగిని హస్త భోజనాన్ని సామూహికంగా ఏర్పాటు చేయడం జరిగింది . కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మహిళా జనసేన నాయకురాలు ఉషా వారు మాట్లాడుతూ ఈ యొక్క సాంప్రదాయం సనాతన ధర్మాన్ని హిందూ సాంప్రదాయ విలువలని ప్రతిబింబిస్తుందని తెలియజేశారు ప్రతినిత్యం నిత్యం జరిగే ఈ దేవస్థానంలో ఇటువంటి మహత్తరమైన కుటుంబ విలువలతో కూడినటువంటి కార్యక్రమాలను చేస్తున్నటువంటి మాల్యాద్రి వారి యొక్క సహచర సేవకులకు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు అదేవిధంగా కార్తీకమాసాన్ని పురస్కరించుకొని ఏకైక వినుకొండ పట్టణంలోని స్పటిక శివలింగానికి ప్రతినిత్యం తెల్లవారుజామున 415 నిమిషములకు బ్రహ్మ ముహూర్తంలో అభిషేక కార్యక్రమాన్ని ప్రతి భక్తులచే స్వయంగా చేసే మహద్భాగ్యాన్ని వినుకొండ పట్టణ ప్రజలందరికీ కూడా ఏర్పాటు చేస్తున్నామని మాల్యాద్రి గారు తెలిపారు ఈ కార్యక్రమంలో ఆలయ మహిళ ముఖ్య సేవకులు ఏటుకూరి కృష్ణవేణి విడతల రమ పత్తి భ్రమరాంబ తిరువాయిపాటి సరోజినమ్మ గంగిశెట్టి నాగలక్ష్మి మరియు కాకుమను రామారావ్ బద్దిక నరసింహారావు హనుమంత సూరి సాయి మాస్టర్ టైల్స్ సురేష్ కుమార్ తదితర భక్త బృందం పాల్గొన్నారు.

# కార్తీక మాసంలో భక్తులకు మెరుగైన సాకర్యాలు అందించాలి: కలెక్టర్ కృతిక శుక్లా

**నరసరావుపేట మేజర్ న్యూస్:** గురువారం ఉదయం కార్తీక మాసం సందర్భంగా స్థానిక కలెక్టరేట్ లోని ఎస్. ఆర్ శంకరన్ వీడియో కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా అంతట ఉన్న ఆలయాల్లో జరుగుతున్న ఏర్పాట్లపై అధికారులతో జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా సమీక్ష సమావేశం నిర్వహించారు. సమావేశంలో జిల్లా కలెక్టర్ తో పాటు జిల్లా ఎస్పీ బి. కృష్ణారావు, డిఆర్వో ఏక మురళి, అటవీ శాఖ అధికారిని కృష్ణప్రియ లు హాజరూ కాగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ప్రముఖ దేవాలయాలైన కోటప్పకొండ త్రికోటేశ్వర స్వామి దేవస్థానం, అమరావతిన, దైద, మల్లేశ్వర స్వామీ దేవాలయం, చేజర్ల వంటి ఆలయాలకు భక్తులు అధిక సంఖ్యలో తరలి రానున్న దృష్ట్యా ఐదు దేవాలయాలు పై ప్రత్యేక దృష్టి సారించాలని, అలాగే జిల్లాలో ఉన్న మిగిలిన దేవాలయాల్లో కూడా తగిన ఏర్పాట్లు చేయాలన్నారు. వీటిలో పెద్ద ఆలయాలకు భక్తుల తాకిడి ఎక్కువగా ఉంటుందని తగిన జాగ్రతలు తీసుకోవాలని తెలిపారు. భక్తులు ఆలయాల సందర్శనకు, రాకపోకలకు, అన్నదానానికి,ప్రసాదానికి, దర్శనానికి, తాగునీటికి, పారిశుద్ధ్యానికి , ప్రతి ఆలయంలో మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేయడానికి, ప్రతి ఆలయానికి బస్సు సౌకర్యం కల్పించడానికి, ప్రతి ఆలయంలో నిరంతర విద్యుత్తు ఉండేలా చూడడానికి, సీసీ కెమెరాలు ఉంచేందుకు, వర్షాలను తట్టుకునేలా నీడనిచ్చే టెంట్లు వేయాలని,భక్తులకు ఇబ్బంది కలగకుండా చూడాలని, నదులు వెంట ఉన్న ఆలయాలకు భద్రత పెంచేందుకు, తగిన పోలీస్ సౌకర్యం,క్యూ లైన్స్, మైకు సెట్లు, పడవలు, గజఈత గాళ్లు తదితరమైనవి తప్పకుండా జాగ్రత్తగా చేయాలని కలెక్టర్ తెలిపారు. జిల్లా ఎస్పి మాట్లాడుతూ వాహనాల పార్కింగ్ ఏర్పాట్లు పటిష్టంగా ఏర్పాటు చేయాలన్నారు.ట్రాఫిక్ నియంత్రణ, భక్తుల రద్దీ నియంత్రణ కోసం ప్రత్యేక క్యూలైన్లు,సైన్ బోర్డు




ఏర్పాటుచేయాలన్నారు. సమావేశంలో దేవాదాయశాఖ అధికారులు, మూడు రెవెన్యూ డివిజన్ల ఆర్డీవోలు,ఆర్టీసీ అధికారులు, ఆర్ అండ్ బి అధికారిని, డిఎస్పీలు, ఈవోలు తదితరులు పాల్గొన్నారు.

# మద్యంపై జగన్ అసత్య ఆరోపణలు: చీఫ్ విప్ జీవీ



**వినుకొండ మేజర్ న్యూస్:** వైసీపీ, ఆ పార్టీ అధినేత జగన్ రెడ్డికి ఆదాయం తెచ్చిపెట్టే నకిలీ మద్యం బట్టీలు మూసుకుపోతున్నాయనే భయం పట్టుకుందని, అందులో భాగంగానే కూటమి ప్రభుత్వపై అసత్య ప్రచారాలు చేస్తున్నారని ప్రభుత్వ చీఫ్ విప్, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు అన్నారు. ఎక్కడైనా నేరం జరిగి నిందితులను పట్టుకుంటే అభినందించాల్సింది పోయి ,వారిని ఎందుకు అరెస్టు చేశారని ప్రశ్నిస్తున్నారు అని,గత ప్రభుత్వ హయాంలో, ప్రభుత్వ మద్యం దుకాణాల్లో, నకిలీ మద్యం ఏరులైపారినా పట్టించుకోలేదన్నారు. కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత ,వారిపై ఉక్కుపాదం మోపుతోంది. అందుకే జగన్ గుండెల్లో రైళ్లు పరుగెత్తుతున్నాయి అని,అందుకే నేరస్తుల తరపున మాట్లాడుతున్నారన్నారు. నకిలీ మద్యం వ్యాపారులతో సంబంధాలు పెట్టుకున్న జోగి రమేష్ లాంటి వ్యక్తిని, ఇంకా పార్టీలో ఉంచుకొని మీడియా ముందు చిలకపలుకులు చెబుతున్నారని, ఆగ్రహం వ్యక్తం చేశారు. గురువారం ఈ మేరకు చీఫ్ విప్, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు మాట్లాడారు.తనకు సంబంధమే లేని గూగుల్ డేటా సెంటర్ తన శక్తియుక్తులతో వచ్చిందని, సిగ్గులేకుండా చెప్పుకుంటున్న జగన్, నకిలీ మద్యం దందాను తెలివిగా తమపై నెట్టే ప్రయత్నం చేస్తున్నారని ధ్వజమెత్తారు. జగన్ మోహన్ రెడ్డికి గతాన్ని మర్చిపోయే వ్యాధి ఏమైనా ఉండొచ్చేమో కానీ ,ప్రజలకు లేదని.. వారికి అన్నీ గుర్తుంటాయన్నారు. గతంలో నకిలీ మద్యంపై పోరాడిన తమపై కేసులు పెట్టిన చరిత్ర జగన్ మోహన్ రెడ్డిది. వందల మంది ప్రాణాలు పోతున్నాయని టీడీపీ గళమెత్తినా పట్టించుకోలేదు. ఇప్పుడు కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత వారి దందా బయటపడుతుంది. తన పార్టీకి ఇంధనంగా ఉన్న నకిలీ మద్యం దందా ఎక్కడ ఆగిపోతుందో అన్న భయంతో జగన్ ఇవాళ బయటకు వచ్చి మాట్లాడుతున్నారు. తాను చేసిన అవినీతి, అక్రమాలను, పాపాలను ఎదుటి వారిపై నెట్టడంలో జగన్ అండ్ కో పీహెచ్డీ చేశారని పేర్కొన్నారు. గూగుల్ డేటా సెంటర్ తన శక్తియుక్తులతో వచ్చిందని జగన్ సిగ్గులేకుండా చెబుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. జగన్ రెడ్డి డేటా సెంటర్ నువ్వు తెచ్చావా ? నువ్వు ఒప్పందం చేశావా? శంకుస్థాపన చేశావా? అని ప్రశ్నించారు. సీఎం చంద్రబాబు చేసిన పనిని ఒక చేతకాని వాడిలాగా నేనే చేశానని జగన్ రెడ్డి ఎలా చెప్పుకోగలుగుతున్నారని ఎద్దేవా చేశారు.



## ఆటోనగర్‌లో అధ్వానంగా రోడ్లు

**పెదకాకాని మేజర్ న్యూస్ :** గుంటూరు తూర్పు నియోజకవర్గంలోని ఆటోనగర్లో గురువారం కురిసిన భారీ వర్షంతో రోడ్లు బురదమం అయ్యాయి. నీటమునిగిన రహదారుల వల్ల కార్మికులు, వ్యాపారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గతంలో పలుమార్లు ఫిర్యాదులు చేసినా అధికారులు స్పందించలేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అధికారులు చర్యలు తీసుకుని రోడ్లను తక్షణమే మరమ్మతులు చేయాలని స్థానిక ప్రజలు, వ్యాపారులు విజ్ఞప్తి చేస్తున్నారు.



### కార్తీక మాసం నిత్య పద్య కుసుమం

## పుస్తక ఆవిష్కరణ

**తెనాలి మేజర్:** సహజ కవి, రాష్ట్రపతి అవార్డు గ్రహీత డాక్టర్ అయినాల మల్లేశ్వరరావు రచించిన కార్తీక మాసం- నిత్య పద్య కుసుమం అనే పుస్తకాన్ని యడ్లపాటి రఘునాథ్ బాబు, కొత్త సుబ్రహ్మణ్యం ఆవిష్కరించారు. గత ఐదు సంవత్సరాలుగా నిత్య పద్యం అనే పేరుతో అయినాల మల్లేశ్వరరావు రోజుకు ఒక పద్యాన్ని రచించడం అందరికి తెలిసిన విషయమే. దీనిని గాన కళా రత్న వెంపటి సత్యనారాయణ గానం చేసి సుమారు 20000 మందికి వాట్సాప్ గ్రూపులో ప్రతిరోజు పంపించడం జరుగుతుంది. కార్తీక మాసం పురస్కరించుకొని నిత్య పద్య కుసుమం పేరుతో 30 పద్యాలతో కూడిన పుస్తకాన్ని గురువారం కుమార్ ఇండస్ట్రీ సత్సంగ్ హాల్లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కుమార్ పంప్స్ అధినేత కొత్త సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ అయినాల మల్లేశ్వరరావు, వెంపటి సత్యనారాయణ చేస్తున్న కార్యక్రమాన్ని కొనియాడారు. బీజేపీ నాయకులు రఘునాథ్ బాబు మాట్లాడుతూ ఇలాంటివ ఉన్నత కార్యక్రమాన్ని చేయటం అనేది సామాజికంగా కూడా చాలా మంచిది, అవసరమన్నారు. కార్యక్రమంలో మానవత చైర్మన్ కొలసాని రాంచంద్, మానవత ప్రెసిడెంట్ పి వాసు, సెక్రటరీ పి వెంకట్, మానవత సభ్యులు మొవ్వ సత్యనారాయణ, సాంబశివరావు, ఆలపాటి వెంకటరామయ్య, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

### ఆరోగ్య కేంద్రాల్లో నిత్యం

## వైద్య సేవలు అందాలి

**పల్నాడు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో:** జిల్లాలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ప్రభుత్వ ఆసుపత్రుల్లో 24ఐ7 వైద్య సేవలు అందించేందుకు సిబ్బంది అందుబాటులో ఉండాలని జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా ఆదేశించారు. షిఫ్టుల వారీగా విధులు కేటాయించి స్టాఫ్ నర్సులు అన్ని వేళలా డ్యూటీలో ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. గురువారం స్థానిక కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో వైద్యారోగ్య శాఖపై సమీక్ష సమావేశం నిర్వహించారు. వైద్య సేవలు మెరుగుపరిచేందుకు మండలాల వారీగా మెంటర్లను క్షేత్ర స్థాయిలో తనిఖీలు నిర్వహించాలన్నారు. ఆరోగ్య కేంద్రాలు, హెల్త్ , వెల్ నెస్ కేంద్రాల నిర్మాణాలు పూర్తి చేసేందుకు నిర్మాణ సమస్యలు పరిష్కరించాలన్నారు. మెడికల్ ఆఫీసర్లు, కొరత ఉన్న ఇతర సిబ్బంది నియామక ప్రక్రియ చేపట్టాలన్నారు. చెంచులకు ఆరోగ్య శ్రీ, జన ఆరోగ్య యోజన కార్డులు అందించేందుకు ప్రత్యేక డ్రైవ్ నిర్వహించాలన్నారు. కార్యక్రమంలో డీఎంహెచ్ఓ బి.రవి, డిప్యూటీ డీఎంహెచ్ఓ పద్మావతి, డీసీహెచ్ఎస్ ప్రసూన, పంచాయతీ రాజ్ ఎస్ఈ కె. ముత్తయ్య, తదితరులు పాల్గొన్నారు.





### ఎన్ఎస్పి స్థల పరిశీలన చేసిన

## ప్రభుత్వ చీఫ్ విప్ జీవి

**వినుకొండ మేజర్ న్యూస్:** పట్టణములోని నరసరావుపేట రోడ్డులో గల 22 ఎకరాల ఎన్ ఎస్ పి స్థలంలో అభివృద్ధి పనులు చేపట్టేందుకు%జ=ణా% అధికారులతో కలిసి ప్రభుత్వ చీఫ్ విప్, సీనియర్ శాసనసభ్యులు జీవి ఆంజనేయులు గురువారం స్థల పరిశీలన చేశారు. మునిసిపల్ షాపింగ్ కాంప్లెక్స్, మార్కెట్, ప్రభుత్వ కార్యాలయాలు, స్టేడియం, తదితర భవన నిర్మాణాలకు స్థలం కేటాయింపు పై అధికారులు చీఫ్ విప్ జీవి తో చర్చించారు. ఎన్ ఎస్ పి స్థలం అభివృద్ధికి ప్రభుత్వం నుండి నిధులు తీసుకువచ్చి త్వరలో నిర్మాణ పనులు చేపట్టేందుకు చీఫ్ విప్ జీవి అంచనాలతో ప్రణాళిక సిద్ధం చేశారు. కార్యక్రమంలో మునిసిపల్ అధికారులు పాల్గొన్నారు.

# ఎస్ఎస్ఎన్ కళాశాలలో ఫార్మసీ కోర్సులు ప్రారంభోత్సవం



**నరసరావుపేట మేజర్ న్యూస్:** నరసరావుపేటలోని శ్రీ సుబ్బరాయ అండ్ నారాయణ కళాశాలలో గురువారం ఫార్మసీ కోర్సులు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న నరసరావుపేట శాసనసభ్యులు డాక్టర్ చదలవాడ అరవింద బాబు తరగతి గదులను ప్రారంభించారు. ఈ సందర్భంగా కళాశాల అధ్యక్షుడు కపిలవాయి విజయ్ కుమార్, సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ నాగసరపు సుబ్బరాయగుప్తా, ప్రిన్సిపాల్ సుధీర్, ఉమ్మడి కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమంలో మాట్లాడుతూ ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు, "ఫార్మసీ విద్యా రంగంలో నరసరావుపేట ప్రాంతం కొత్త మైలురాయిని చేరుకుంది. శ్రీ సుబ్బరాయ అండ్ నారాయణ కళాశాలలో ఫార్మసీ కోర్సుల ప్రారంభం ఈ ప్రాంత విద్యార్థులకు ఉన్నత విద్యా అవకాశాలను మరింత సమీపం చేస్తుంది. ఆరోగ్య రంగంలో ఫార్మసీ ఒక కీలకమైన శాఖ, మరియు ఈ కోర్సుల ద్వారా విద్యార్థులు ఈ రంగంలో నైపుణ్యం సాధించి, సమాజానికి సేవ చేసే అవకాశం పొందుతారు," అని అన్నారు. అరవింద బాబు మాట్లాడుతూ "కళాశాల యాజమాన్యం చేపట్టిన ఈ చొరవ విద్యా రంగంలో నాణ్యతను పెంపొందించడమే కాక, స్థానిక యువతకు ఉపాధి అవకాశాలను కూడా సృష్టిస్తుంది. ఈ కళాశాలలో అందుబాటులో ఉన్న సౌకర్యాలు, అనుభవజ్ఞులైన బోధకులు విద్యార్థులకు అత్యుత్తమ విద్యను అందించడంలో కీలక పాత్ర పోషిస్తాయి, అని పేర్కొన్నారు. కళాశాల అధ్యక్షుడు కపిలవాయి విజయ్ కుమార్ మాట్లాడుతూ "మా కళాశాల ఎల్లప్పుడూ నాణ్యమైన విద్యను అందించడంలో ముందుంటుంది. ఫార్మసీ కోర్సుల ప్రవేశంతో విద్యార్థులకు కొత్త అవకాశాలు తెరుచుకుంటాయి, అని తెలిపారు. సెక్రటరీ నాగసరపు సుబ్బరాయగుప్తా, ప్రిన్సిపాల్ సుధీర్ కూడా ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు.

## చర్చికి ఆర్థిక సహాయం

**మాచవరం, మేజర్ న్యూస్:** మాచవరం మండలం రేగులగడ్డ గ్రామంలోని రోమన్ క్యాథలిక్ మిషన్ చర్చ్ ౧ క్రీస్తు రాజ్ దేవాలయం నిర్మాణ పనులకు గురజాల నియోజకవర్గ శాసన సభ్యులు యరపతినేని శ్రీనివాసరావు , యరపతినేని నిఖిల్ ఆదేశాలు, మార్గదర్శకాల మేరకు స్థానిక టిడిపి నాయకులు జక్కుల కృష్ణ రూ. 20,016 సహాయం అందించారు. క్రీస్తు రాజ్ దేవాలయం నిర్మాణం గ్రామ ప్రజల ఆధ్యాత్మికాభివృద్ధికి తోడ్పడుతుందని, సమాజంలో ఐక్యతా స్ఫూర్తి పెంపొందించడంలో ఇది ఒక మంచి కార్యక్రమమని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో చర్చ్ ఫాదర్, సభ్యులు, గ్రామ పెద్దలు, కృతజ్ఞతలు తెలిపారు.



# సైబర్ నేరాలు పై అవగాహన కల్పించాలి




**గుంటూరు జిల్లా క్రైమ్, మేజర్ న్యూస్ :** ప్రస్తుతం జరుగుతున్న సైబర్ నేరాల పట్ల ప్రజలకు అవగాహన కల్పించాలని గుంటూరు జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ కోరారు. అవగాహనతోనే సైబర్ నేరాలు/మోసాలను అరికట్టవచ్చు అనే వాక్యాన్ని ఆయుధంగా తీసుకుని అవగాహన కల్పించాలని సూచన. 1930 జాతీయ సైబర్ భద్రత సహాయత నంబర్ గురించి విస్తృత ప్రచారం నిర్వహించాలని పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా వేగంగా పెరుగుతున్న సైబర్ నేరాల ముప్పును తగ్గించడం, ప్రజల్లో సైబర్ భద్రతపై చైతన్యం పెంపొందించడం లక్ష్యంగా కేంద్ర హోం వ్యవహారాల మంత్రిత్వ శాఖ (MHA) ఆధ్వర్యంలో ఇండియన్ సైబర్ క్రైమ్ కోఆర్డినేషన్ సెంటర్ (I4C) పలు అవగాహన కార్యక్రమాలను చేపడుతోంది. అక్టోబర్ నెలను జాతీయ సైబర్ భద్రతా అవగాహన మాసం గా ప్రకటించి, దేశవ్యాప్తంగా పోలీసు శాఖలు, విద్యాసంస్థలు, ప్రభుత్వ సంస్థలు విస్తృతంగా ప్రజల్లో సైబర్ భద్రతపై అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తున్నాయి. ఈ క్రమంలో గురువారం గుంటూరు జిల్లా పోలీస్ కార్యాలయ కాన్ఫరెన్స్ హాల్ లో, గ్రామ/వార్డు మహిళా పోలీసులకు సైబర్ నేరాలు మరియు మోసాలపై అవగాహన కల్పించేందుకు ప్రత్యేక కార్యక్రమం నిర్వహించబడింది. ఎస్పీ మాట్లాడుతూ... మహిళా పోలీసులు క్షేత్ర స్థాయిలో ప్రతిరోజూ ప్రజలతో మమేకమై, బాల్య వివాహాలు, మాదకద్రవ్యాల దుష్ప్రభావాలు, పాఠశాలల్లో విద్యార్థినులకు మంచి – చెడుల స్పర్శ, సీసీ కెమెరాల ప్రాముఖ్యత వంటి అంశాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. అదే విధంగా ప్రజల భద్రతా సమస్యలను సంబంధిత పోలీస్ అధికారుల దృష్టికి తీసుకెళ్లి వాటి పరిష్కారానికి కృషి చేస్తున్నారు. ప్రజలకు సమీపంగా ఉండే మహిళా పోలీసుల పాత్ర ప్రశంసనీయం అని పేర్కొన్నారు. ప్రతి మహిళా పోలీస్ తమ గ్రామం, వార్డులో ప్రజలతో ప్రత్యక్షంగా మమేకమై సైబర్ నేరాలపై అవగాహన కల్పించాలి. పాఠశాలలు, కళాశాలలు, పంచాయతీ కార్యాలయాలు, కమ్యూనిటీ హాళ్లలో ప్రజా సమావేశాలు నిర్వహించాలి. ప్రజలకు ఎవరైనా సైబర్ మోసానికి గురైతే వెంటనే 1930 నంబర్‌కు కాల్ చేయమని చెప్పాలి.

www.cybercrime.gov.in వెబ్‌సైట్ ద్వారా ఫిర్యాదులు ఎలా ఇవ్వాలో వివరించాలి. ప్రజల్లో ఈ టోల్‌ఫ్రీ నంబర్, వెబ్‌సైట్ గురించి విస్తృత ప్రచారం చేయాలి. ప్రభుత్వ పథకాల పేరుతో APK ఫైల్స్ పంపించి మొబైల్ డేటా చోరీ చేయడం. ఈ సందర్భంగా ఎస్పీ పలు సైబర్ భద్రతా పోస్టర్లు, అవగాహన బ్రోచర్లు విడుదల చేశారు. కార్యక్రమంలో ఐటీ కోర్ సీఐ నిస్సార్ భాషా, హెడ్ కానిస్టేబుల్ కిషోర్, మహిళా కానిస్టేబుళ్లు మానసా, అరుణ యాసిన్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్.వి.ఆర్ లో ఉచిత మెగా ఐ క్యాంప్



**గుంటూరు రూరల్, మేజర్ న్యూస్ :** స్పష్టమైన చూపే విద్యార్థి ఉజ్వల భవిష్యత్తుకు మార్గమని, డిజిటల్ ఎడ్యుకేషన్ యుగంలో విద్యార్థుల్లో తలెత్తే దృష్టి లోపాలను నివారించేందుకు ఎప్పటికప్పుడు కంటి పరీక్షలు చేయించుకోవడం తప్పనిసరి అని శంకర ఐ హాస్పిటల్ సి.ఎమ్.ఓ కంటి శస్త్ర నిపుణులు డా.పి.సుధాకర్ పేర్కొన్నారు. స్థానిక స్థానిక చౌడవరంలోని ఆర్.వి.ఆర్ మరియు జె.సి. ఇంజనీరింగ్ కళాశాలలో కళాశాల ఎన్.ఎస్.ఎస్. యూనిట్‌ల ఆధ్వర్యంలో శంకర ఐ హాస్పిటల్ వైద్య బృందం నేతృత్వంలో విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహించారు. అధిక శాతం విద్యార్థుల్లో తలెత్తే దృష్టి లోపాలకు గల కారణాలను తెలుపుతూ, తీసుకోవలిసిన జాగ్రత్తలను వివరించారు. ఈ సందర్భంగా డా.పి.సుధాకర్ మాట్లాడుతూ విద్యార్థులకు మొబైల్ ద్వారా పి డి ఎఫ్ రూపంలోని పాఠ్యాంశాలను చదవడం ద్వారా, మొబైల్ వాడడం ద్వారా, ఎక్కువ సమయం కంప్యూటర్ పై దృష్టి కేంద్రీకరించడం ద్వారా ఎక్కువ శాతం అనేక కంటి సమస్యలు ఉత్పన్నమవుతున్నాయని, ఎక్కువ సమయం కంప్యూటర్ స్క్రీన్ ని ఉపయోగించే విద్యార్థులు ప్రతి 20 నిమిషాలకు కంప్యూటర్ స్క్రీన్ నుండి దృష్టిని మరల్చి సుమారు 20 అడుగుల దూరం వరకు కంటి చూపును 20 సెండ్ల వరకు కేంద్రీకృతం చేయాలని, ఎక్కువగా ఆకు కూరలు, చేపలు, గుడ్లను వాడటం కంటికి బలమని పేర్కొన్నారు. తమ కళాశాల విద్యార్థులకు చదువుతో పాటు వారి ఆరోగ్యంపై శ్రద్ధ కూడా తమ బాధ్యతగా భావిస్తూ, ఇటువంటి మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేయడం జరిగిందని కళాశాల అధ్యక్షులు డా.రాయపాటి శ్రీనివాస్, ఉపాధ్యక్షులు జాగర్లమూడి మురళీమోహన్, డా. జగదీష్ కె. మద్దినేని పేర్కొన్నారు. విద్య ద్వారా విద్యార్థుల్లో ఏర్పడే ఒత్తిడిని అధిగమించేందుకు ఎప్పటికప్పుడు వైద్య నిపుణుల సలహాలు అవసరమని, కళాశాల సెక్రటరీ మరియు కరెస్పాండెంట్ రాయపాటి గోపాల కృష్ణ, ట్రెజరర్ డా. కొండబోలు కృష్ణ ప్రసాద్ పేర్కొన్నారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డా.కొల్లా శ్రీనివాస్, అకడమిక్ అండ్ ఆర్ మరియు డి డైరెక్టర్ డా. కె.రవీంద్ర, కళాశాల డైరెక్టర్ ఫైనాన్స్ మరియు అడ్మినిస్ట్రేషన్ డా. ఎన్.వి. శ్రీనివాస రావు, కళాశాల ఎన్.ఎస్.ఎస్. యూనిట్‌ల కో ఆర్డినేటర్లు, శంకర ఐ హాస్పిటల్ వైద్య బృందం డా.కె.శోభిత, డా.చరిత, పి.ఆర్. కాళి ప్రసాద్, విద్యార్థులు పాల్గొన్నారు.

## మానవత్వాన్ని చాటుకుంటున్న చెరుకూరి రమేష్



**గుంటూరు కలెక్టరేట్ మేజర్ న్యూస్ :** పాఠశాల విద్యాశాఖ కమీషనర్ వారి కార్యాలయంలో ఐటీ విభాగంలో పనిచేసే చెరుకూరి రమేష్ మానవత్వాన్ని చాటారు దీపావళి పండుగ రోజున గుంటూరులోని మల్లికార్జున పేటలో గల సెంట్ ఆన్స్ మానసిక వికలాంగుల పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులకు తమ స్నేహితుల సహకారంతో మిఠాయిలు పంపిణీ చేశారు. అలాగే గురువారం మధ్యాహ్నం పట్టాభిపురంలో గల వేద పాఠశాల యందు అక్కడ చదువుతున్న విద్యార్థులకు సరుకులు పంపిణీ చేశారు. అదేవిధంగా కార్యాలయానికి వెళుతూ మార్గమధ్యంలో చలితో వణుకుతున్న వృద్ధునికి తన కోటు ను, కొంత నగదును ఇచ్చి మానవత్వాన్ని చాటారు. ఇలాంటివారిని ఆదర్శంగా తీసుకుని పేదలకు ప్రతి ఒక్కరూ అక్కున చేర్చుకుని చేతనైన మేరకు సహాయ సహకారాలు అందింస్తే బాగుంటుంది.

## నేడే బ్యూరోక్రాసీ నాడు – నేడు పై చర్చా గోష్టి

**గుంటూరు కలెక్టరేట్ మేజర్ న్యూస్ :** నిరుపేదల ఐఏఎస్ గాంధీ, అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం జీవితాంతం కృషి చేసిన మహనీయులు కీర్తిశేషులు ఎస్.ఆర్.శంకరన్ 91వ జయంతి సందర్భంగా బ్యూరోక్రాసీ నాడు – నేడు అనే అంశం పై జనచైతన్య వేదిక ఆంధ్రప్రదేశ్ కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం ఉదయం 10:30 గంటలకు గుంటూరులోని జనచైతన్య వేదిక హాలులో చర్చా గోష్టి ని నిర్వహిస్తున్నట్లు జనచైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి విలేకరులతో తెలిపారు. జనచైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి అధ్యక్షతన జరిగే చర్చా గోష్టి లో వక్తలుగా ఎస్.ఆర్.శంకరన్ జీవిత కృషిపై డాక్టరేట్ పొందిన ఇగ్నో అసిస్టెంట్ రీజినల్ డైరెక్టర్ ప్రొఫెసర్ పి.ఎం.సౌజన్య, మాజీ మంత్రివర్యులు డొక్కా మాణిక్య వరప్రసాద్, జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర అధ్యక్షులు, మాజీ శాసనమండలి సభ్యులు కె.ఎస్. లక్ష్మణరావు, దళిత బహుజన ఫ్రంట్ వ్యవస్థాపకులు కొరివి వినయ్ కుమార్, జిల్లా రెవిన్యూ అధికారి ఎన్.ఎస్.కె. ఖాజావలి, ప్రముఖ విద్యావేత్త ప్రొఫెసర్ డి.ఎ.ఆర్. సుబ్రహ్మణ్యం, వైస్ ప్రిన్సిపాల్, లయోల కాలేజ్ ప్రొఫెసర్ మొవ్వ శ్రీనివాసరెడ్డి లు ప్రసంగిస్తారని తెలిపారు. కీర్తిశేషులు ఎస్.ఆర్. శంకరన్ నిజాయితీగల ఐఏఎస్ అధికారిగా తన జీవితంలో నిరుపేదల ఉన్నతి కోసం చేసిన వెట్టి చాకిరి నిర్మూలన, సఫాయి వృత్తి నిర్మూలన, భూ సంస్కరణల అమలు, కారంచేడు బాధితులకు కాలనీ నిర్మాణము, 73,74 రాజ్యాంగ సవరణ ద్వారా స్థానిక ఎన్నికల్లో రిజర్వేషన్లు, షెడ్యూల్ కులాలు, తెగల సంక్షేమ పథకాల అమలు, రాష్ట్ర ప్రభుత్వం, నక్సలైట్ల మధ్య శాంతి చర్చలు, అక్షరాస్యత ఉద్యమం, మద్య వ్యతిరేక ఉద్యమాలలో ఎస్.ఆర్.శంకరన్ చేసిన కృషిని చర్చ గోష్టిలో వక్తలు వివరిస్తారని ఆంధ్రప్రదేశ్ లో బ్యూరోక్రసీ నాడు ఎలా ఉంది, నేడు ఏ విధంగా మారింది వివరిస్తూ చర్చా గోష్టి నిర్వహించబడుతుందని తెలిపారు. ఆసక్తి గల ఎస్.ఆర్. శంకరన్ అభిమానులు, పేదలు బహుజనుల అభ్యున్నతిని కాంక్షించేవారు బ్యూరోక్రాసీ నాడు – నేడు పై జరిగే చర్చా గోష్టిలో పాల్గొనవలసిందిగా విజ్ఞప్తి చేశారు.

## సెల్ ఫోన్లు రికవరీ చేసి బాధితులకు అందజేసిన ఎస్సై తిరుపతిరావు



**మాచవరం, మేజర్ న్యూస్ :** మాచవరం పోలీస్ స్టేషన్ లో పోగొట్టుకున్న 2 సెల్ ఫోన్ లను రికవరీ చేసి బాధితులకు అందజేశామని మాచవరం ఎస్సై తిరుపతిరావు గురువారం తెలిపారు. మాచవరం మండలం మొర్జంపాడు గ్రామానికి చెందిన చింకా రమేష్, సిహెచ్ సుధాకర్ ల ఫోన్లు సుమారు రెండు నెలల క్రితం ఈ సెల్ ఫోన్లు పోగొట్టుకున్నారు వెంటనే మాచవరం పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయగా ఎస్సై కేసు నమోదు చేసుకొని సి ఈ ఐ ఆర్ పోర్టల్ ద్వారా గుర్తించి సిగ్నల్స్ ఆధారంగా సెల్ఫోన్లను రికవరీ చేశామని ఎస్సై తిరుపతిరావు తెలిపా రు. బాధితులకు సెల్ఫోన్ అందించిన వారిలో ఎస్సై తిరుపతిరావు తో పాటు ట్రైనింగ్ ఎస్సై గడ్డం అబ్రహం ఉన్నారు. సెల్ ఫోన్లు లబ్ధిదారులు స్థానిక పోలీసులకు అభినందనలు తెలియజేశారు అలాగే మీ సెల్ ఫోన్ పోగొట్టుకున్న వెంటనే పోలీస్ స్టేషన్లో కంప్లైంట్ చేసి ఆ ఫోన్ కు సంబంధించిన వివరాలను తమకు తెలియజేయాలని ఎస్సై తిరుపతి రావు సూచించారు.

## పేదరికం నిర్మూలన కు కృషి చేయాలి



**గుంటూరు రూరల్, మేజర్ న్యూస్ :** ప్రత్తిపాడు శాసనసభ్యులు రామాంజనేయులు పార్టీ క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గ పరిధిలోగల పేద వర్గాల అభివృద్ధి కొరకై ఉన్నత స్థాయి ఉద్యోగులతో సమీక్ష సమావేశం నిర్వహించినారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ... గతంలో జిల్లా కలెక్టర్ గా మరియు రాష్ట్ర కమిషనర్ గా చేసిన అనుభవంతో ఉద్యోగులు వారి విధులలో ఏమి చేస్తే పేదలు అభివృద్ధి వైపు తీసుకొని వెళ్ళవచ్చు తెలిపారు. దీనిలో ముఖ్యంగా స్వయం సహాయక సంఘాల ద్వారా పెద్ద ఎత్తున జీవనోపాధి సౌకర్యాలు కల్పించి పూర్తిస్థాయి ఆర్థిక పరిస్థితే సాధన దిశగా పనిచేయాలని హెచ్చరించారు. కేంద్ర ప్రభుత్వం అందించే సబ్సిడీని అంది పుచ్చుకొని వారి జీవనోపాదులపై ఉన్నత ప్రభావం చూపే విధంగా ప్రణాళిక రూపొందించాలని చెప్పారు. పాడి గేదలు సాగు చేసుకునేవారు మండలానికి 2000 చొప్పున ఏర్పాటు లక్ష్యం ఏర్పాటు చేసి పాడి సాగు పెంచి పౌష్టికాహార సదుపాయం కల్పించాలని అన్నారు. నియోజవర్గం స్థాయిలో 5000 లీటర్లు సాగు చేసి BMCU ఏర్పాటు చేయడానికి వీలు అవుతుందన్నారు. కార్యక్రమంలో వివిధ హోదాలో ఉన్న జిల్లా స్థాయి అధికారులు మరియు మండల అభివృద్ధి అధికారులు, సంబంధించిన పాల్గొన్నారు.

## కార్తీక మాసం మూడవ రోజు పారాయణం

కార్తీక మాసం మూడవ రోజుకు ప్రత్యేక చరిత్ర ఉంది, ఇది ముఖ్యంగా కార్తీక మహాపురాణంలో వివరించబడింది. 3 వ రోజున ఆడపడుచులకు అన్నదమ్ములు పసుపు కుంకుమలు సారె సమర్పించడం ఆనవాయితీగా వస్తుంది.

●కార్తీక మాసమంతా హిందువులు ప్రతిరోజూ కార్తీక మహాపురాణంలోని ఒక అధ్యాయాన్ని పారాయణం చేయడం ఆచారం. ఈ విధంగా, మూడవ రోజున ఐదవ అధ్యాయాన్ని పారాయణం చేస్తారు (కొన్ని చోట్ల లెక్కలో తేడా ఉండవచ్చు, కానీ పురాణ పారాయణం సాధారణం).

**కార్తీక మహాపురాణం మూడవ రోజు కథ (ఐదవ అధ్యాయం):**

●ఈ అధ్యాయంలో, వశిష్ట మహాముని జనక మహారాజుకు కార్తీక మాస వ్రతం యొక్క గొప్పతనాన్ని వివరిస్తారు.

●ముఖ్యంగా ఈ రోజు పాటించవలసిన ధర్మాలు మరియు ఆచరించడం వలన కలిగే ఫలాల గురించి తెలియజేస్తారు.

●**కార్తీక వ్రతం యొక్క శక్తి:** కార్తీక మాసంలో చేసే వ్రతం అన్ని పాపాలను నశింపజేసే శక్తిని కలిగి ఉందని వివరించబడింది.

●**భగవద్గీతా పారాయణం:** కార్తీక మాసంలో విష్ణు సన్నిధిలో భగవద్గీత పారాయణం చేసేవారి పాపాలు తొలగిపోతాయని, ముఖ్యంగా పది, పదకొండు అధ్యాయాలు పారాయణం చేసినవారు వైకుంఠానికి క్షేత్రపాలకులవుతారని చెప్పబడింది.

●**తులసీ పూజ:** తులసీ దళాలతో లేదా గన్నేరు పూలతో విష్ణు పూజ చేసినవారు వైకుంఠాన్ని చేరి, విష్ణు సమభోగాలను అనుభవిస్తారు.

●**పురాణ ప్రవచనం:** ఈ మాసంలో హరిహరుల (శివ–కేశవుల) సన్నిధిలో ఏ పురాణాన్నయినా ప్రవచించేవారు సమస్త కర్మ బంధాల నుంచి విముక్తులవుతారు.

●**వనభోజనం:** కార్తీక శుక్లపక్షంలో వనభోజనం చేసినవారు పాప విముక్తులై విష్ణు ధామాన్ని పొందుతారని పురాణంలో చెప్పబడింది. ఈ మూడవ రోజు చరిత్రకు సంబంధించి, ఒక కథ కూడా ప్రస్తావనలో ఉంది, అదేంటంటే తత్వనిష్ఠుడు అనే బ్రాహ్మణుడి కథ మరియు బ్రహ్మరాక్షసులకు జ్ఞానోదయం కలిగిన వృత్తాంతం. మొత్తం మీద, కార్తీక మాసం మూడవ రోజు ముఖ్యంగా కార్తీక మహాపురాణం పారాయణం మరియు ధర్మాచరణకు ప్రాధాన్యత ఇస్తుంది.

## దుర్గి సత్యసాయి మందిరంలో ప్రతి గురువారం అన్నదానం



**దుర్గి మేజర్ న్యూస్ :** పల్నాడు జిల్లా దుర్గి మండల కేంద్రంలోని శ్రీ సత్యసాయి మందిరం వద్ద ప్రతి గురువారం వృద్ధులకు అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమాన్ని కమిటీ సభ్యులు పలుచూరు సుబ్బారావు మరియు ఇతర కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో, భక్త దాతల సహకారంతో నిర్వహిస్తున్నారు. వృద్ధులు భోజనం చేసి ఆనందం వ్యక్తం చేశారు. కమిటీ సభ్యులు ఈ సేవా కార్యక్రమం నిరంతరంగా కొనసాగుతుందని తెలిపారు.

# రెవిన్యూ అంశాలు తహసిల్దార్ కు తెలిసి ఉండాలి



**గుంటూరు కలెక్టరేట్ మేజర్ న్యూస్ :** మండలంలో ప్రతీ రెవిన్యూ అంశం తహసిల్దార్ కు తెలిసి ఉండాలని జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా అన్నారు. తెనాలి రెవిన్యూ డివిజన్ రెవిన్యూ అధికారుల సమావేశం గురువారం కలెక్టర్ కార్యాలయంలో జరిగింది. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. రెవిన్యూ అంశాల పట్ల ముఖ్యమంత్రి అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నారని చెప్పారు. ఇంతటి ప్రాధాన్యత కలిగిన అంశం పట్ల తహసీల్దార్లు పూర్తి బాధ్యతాయుతంగా ఉంటూ, ప్రతీ అంశం పట్ల పూర్తి పరిజ్ఞానం కలిగి ఉండాలని స్పష్టం చేశారు. సానుకూల దృక్పథంతో పని చేయాలని అన్నారు.

### నమ్మకంతో వస్తారు... నమ్మకంతో వెళ్ళాలి

ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పి.జి.ఆర్.ఎస్) లో సమర్పించిన అర్జీల పట్ల స్పష్టమైన విచారణ చేపట్టాలని ఆదేశించారు. సమస్యల పరిష్కారానికి ప్రజలు నమ్మకంతో వస్తారని, వారి సమస్యకు సానుకూలంగా స్పందించి పూర్తి శ్రద్ధ వహించి వారిలో నమ్మకం కలిగించాలని ఆదేశించారు. ప్రజలు అర్జీలు సమర్పించేటపుడే అవసరమైన ధృవీకరణ పత్రాలు ఉన్నవీ, లేనివి పరిశీలించి, అవసరమైతే వాటిని పొందుపరచాలని తెలియజేయాలని అన్నారు. సమస్యల పట్ల ముఖ్యంగా రెవిన్యూ సమస్యల పట్ల ప్రజలు ఎటువంటి ఇబ్బందులకు గురి కారాదని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు. నిర్దేశిత సమయంలో సమస్యలు పరిష్కారం కావాలన్నారు. మ్యుటేషన్ లో ఎటువంటి పిర్యాదులు ఉండరాదని అన్నారు. ఫారం 8లో నోటీసులు జారీ చేసి, పక్కాగా విచారణ చేయాలని ఆదేశించారు. గ్రామ సభల నిర్వహణ సమాచారం కూడా పక్కాగా ముందస్తుగా ఇవ్వాలని చెప్పారు. వి.ఆర్.ఓ లు, సర్వేయర్లు గ్రామ సభల నిర్వహణలో సక్రమంగా చేపట్టే విధంగా పర్యవేక్షణ జరగాలని అన్నారు. ఐ.వి.ఆర్.ఎస్ లో మ్యుటేషన్ ల పట్ల ప్రజల స్పందన సైతం ప్రభుత్వం కోరడం జరుగుతోందని, ప్రతికూల స్పందన ప్రజల నుండి రాకూడదని స్పష్టం చేశారు. అనవసరంగా దస్త్రాలు పదే పదే దీర్ఘకాలం నడవరాదని అన్నారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ, జిల్లా రెవిన్యూ అధికారి ఎన్.ఎస్.కె.ఖాజావలి, సబ్ కలెక్టర్ సంజన సిన్హా, డిప్యూటీ కలెక్టర్ విజయలక్ష్మి, తహసీల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

# వలస చిన్నారుల విద్యాభివృద్ధికి ప్రణాళికలు




**గుంటూరు జిల్లా మేజర్ న్యూస్ :** గుంటూరు మిర్చి యార్డు సమీపంలో బీహార్, ఒరిస్సా ఉత్తరప్రదేశ్, ఝార?ండ్ తదితర రాష్ట్రాల నుంచి వలస వచ్చి న కుటుంబాలకు సంబంధించిన పిల్లలకు విద్యాభివృద్ధి అందించడం కోసం సమగ్ర శిక్ష ఆంధ్రప్రదేశ్ ఇచ్చిన సూచనలు అనుసరించి జాయింట్ కలెక్టర్ అస్తోష్ శ్రీవత్సవ ఆధ్వర్యంలో డిస్ట్రిక్ట్ సెలక్షన్ కమిటీ సీజన్ హాస్టల్ ఎన్జీవోల ఎంపిక కోసం కలెక్టరేట్లో ఉన్న డి ఆర్ సి హాల్లో ఎన్జీవోలతో సమావేశం నిర్వహించడం జరిగింది. సమావేశంలో జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ హాస్టల్స్ పిల్లల కోసం సెంటర్స్ బాధ్యతగా నిర్వహించాలని ప్రతిరోజూ కూడా వారికి విద్యను అందించాలని అలాగే వారికి వారి ప్రత్యేక ఆహార అలవాట్లు ప్రకారం భోజనం సదుపాయాలు కలగజేయాలని అలాగే ఆ పిల్లలకు సంబంధించిన భాషలోని విద్య అందజేయాలని ప్రజలకు హాస్టల్ సౌకర్యంతమైన వాతావరణంలో ఏర్పాటు చేసుకోవాలని పిల్లలకి సౌకర్యాలు కలగజేయాలని ఇన్ఫ్రాస్ట్రక్చర్ పూర్తిగా ఏర్పాటు చేయాలని తెలియజేశారు. ప్రతి ఒక్క ఎన్జీవో వారు కేటాయించిన పరిధిలో పూర్తిపారదర్శకంగా సెంటర్ నిర్వహించాలని కోరారు అలాగే ఎవరినా కూడా ఇచ్చిన పరిధిలో సక్రమంగా నేర్పించకపోతే వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలియజేశారు. కమిటీ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి రేణుక, అడిషనల్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ పద్మ ఇతర సభ్యులు పాల్గొన్నారు.

# ఘనంగా ఏపీ ప్రత్యేక రక్షణాదళం ఆవిర్భావ దినోత్సవం - 2025



**గుంటూరు కలెక్టరేట్ మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రత్యేక రక్షణ దళం (ఏపీఎస్పీఎఫ్) ఆవిర్భావ దినోత్సవం 2025 గురువారం ఆచార్య నాగార్జున యూనివర్సిటీలో డైరెక్టర్ జనరల్ డాక్టర్ త్రివిక్రమ వర్మ,ఇన్స్పెక్టర్ జనరల్ బి.వి.రామ్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హెూంశాఖ మాత్యులు వంగలపూడి అనిత హాజరు కావాల్సి ఉండగా, కొన్ని అనివార కారణములు ఆమె రాలేకపోయారు. ఆమె స్థానంలో హెూం శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ కుమార్ విశ్వజిత్ హాజరై గౌరవ వందనం స్వీకరించారు. హెూం శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మాట్లాడుతూ ఎస్పీ ఎఫ్ ఆవిర్భావ దినోత్సవం జరుపుకోవడం ఎంతో ఘనంగా ఉన్నదని, ఈ కార్యక్రమాన్ని గొప్పగా నిర్వహించినటువంటి డా. త్రివిక్రమ్ వర్మ డీజీని, ఇతర అధికారులను సిబ్బందిని ప్రసంశించారు. అలాగే, ఎస్పీఫ్ ట్రైనింగ్ సెంటర్ నిర్మాణం, రిక్రూట్మెంట్ కు ప్రభుత్వ పరిశీలనలో ఉన్నాయని తెలిపారు. 25 సంవత్సరాలు సర్వీస్ పూర్తి చేసుకున్నటువంటి 2000 బ్యాచ్ కానిస్టేబుల్స్ ను అప్గ్రేడ్ చేయుటకు ప్రభుత్వ పరిశీలనలో ఉందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ జనరల్ డాక్టర్. త్రిక్రమ వర్మ మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్ర విభజన తర్వాత ఎస్పీఫ్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను జరుపుకోవటం ఇది మొదటి సారి అని తెలిపారు. ఈ కార్యక్రమం ఎంతో ఘనంగా నిర్వహించరాని, ఎస్పీఫ్ సిబ్బంది అందరికీ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. ఎస్పీఫ్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా శుక్రవారం నుంచి నిర్వహించినటువంటి క్రీడా పోటీలలో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమానికి స్పెషల్ హెూమ్ సెక్రటరీ విజయ కుమార్, ఆచార్య నాగార్జున యూనివర్సిటీ రియాక్టర్ ఇన్- చార్జ్ వైస్ ఛాన్సిలర్ ఆర్. శివరాం ప్రసాద్, కమాండెంట్ డి.ఎన్.ఏ. భాషా, అసిస్టెంట్ కమాండెంట్లు, ఇన్స్పెక్టర్లు, ఇతర ముఖ్య అధికారులు స్పాన్సర్లు సిబ్బంది పాల్గొన్నారు.

# జీడిసిసి బ్యాంక్ సమావేశంలో - మక్కెన



**గుంటూరు మేజర్ న్యూస్ :** పట్టణం లోని జిల్లా కేంద్ర సహకార బ్యాంకు నందు బోర్డు మీటింగ్ జరిగింది. సమావేశంలో జీడీసీసీ బ్యాంకు చైర్మన్ మక్కెన మల్లికార్జునరావు సీఈఓ అజయ్ కిషోర్, అప్కాబ్ డీజీఎం బాలాజీరావు, నాబార్డ్ డి డి ఎం శరత్ బాబు బ్యాంక్ అధికారులు పాల్గొన్నారు.

# గురజాలలో 41 లక్షల పురుగుమందు సీజ్

**గురజాల మేజర్ న్యూస్ :** గురజాలలో వ్యవసాయ అధికారులు అనుమతులు లేని 41 లక్షల విలువైన పురుగుమందులను స్వాధీనం చేసుకున్నారు హైదరాబాదు నుంచి ప్రైవేట్ ట్రాన్స్పోర్ట్ లో ఈ మందులు వచ్చినట్లు గుర్తించారు వీటిని అమ్మకాన్ని నిలిపివేసి పరీక్ష కోసం ల్యాబ్ కు పంపినట్లు గురజాల మండల వ్యవసాయ అధికారి పుల్లారెడ్డి తెలిపారు ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు తదుపరి చర్యలు తీసుకుంటామన్నారు.

# శ్రీ వాసవి ఆర్యవైశ్య కార్తీకమాస వన సమారాధన కరపత్రాలు ఆవిష్కరణ



పల్నాడు జిల్లా **మేజర్ న్యూస్ :** కారంపూడి పట్టణంలో గురువారం శ్రీ వాసవి ఆర్యవైశ్య 2025 సంవత్సరం కార్తీక మాస వన సమారాధన కమిటీ ఆధ్వర్యంలో శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవస్థానంలో కరపత్రాలు ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఆర్యవైశ్యులకు ఆదివారం స్వయంభు శ్రీ లక్ష్మీనరసింహస్వామి సింగరట్ల దేవస్థానం వద్ద కార్తిక మాస వనభోజనములు ఏర్పాటు చేశారు. ఆదివారం ఉదయం 8 గంటలకు అంకాలమ్మ తల్లి గుడి వద్ద నుండి బస్సులు బయలుదేరిన 9 గంటలకు సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతములు అనంతరం 12 గంటలకు కార్తీకమాస వన భోజనములు తదుపరి సంగీత విభావరి కార్యక్రమాలు జరుగుతాయని ఆర్యవైశ్య కార్తీకమాస వన సమారాధన కమిటీ వారు తెలియజేశారు. కార్యక్రమంలో మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు ఎస్ పి ఆర్ కృష్ణ శ్రీ వాసవి అన్న ప్రసాదం కమిటీ ఫౌండర్ బవిరిశెట్టి రామారావు ఆర్యవైశ్య యువజన సంఘం అధ్యక్షులు సముద్రాల పవన్ సాయి ఆర్యవైశ్య సంఘం నాయకులు చలవాది మాధవ్,సురే సుబ్రహ్మణ్యం, ఆతుకూరి గోపి ఆర్యవైశ్య పెద్దలు చితిరాల వెంకట కోటేశ్వరరావు, యకల శ్రీనివాసరావు,కొత్త నరసింహారావు, ఆర్యవైశ్య యువజన సంఘం నాయకులు కరాలపాటి సాయి తదితరులు పాల్గొన్నారు.

# తప్పిపోయిన మహిళను అప్పగించిన ఎస్సై కు అభినందనల వెల్లువ



**వినుకొండ మేజర్ న్యూస్ :** బొల్లాపల్లి మండలం మేకలదిన్నె తండా వద్ద అడవిలో తప్పిపోయిన మహిళను తక్షణ గాలింపు చర్యలతో కుటుంబ సభ్యులకు అప్పగించిన బండ్లమొట్టు ఎస్సై సయ్యద్ సమీర్ భాష, పోలీసు సిబ్బంది నీ ఉన్నతాధికారులతో పాటు మండల ప్రజలు అభినందిస్తున్నారు. 2025 అక్టోబర్ 22వ తేదీ అర్ధరాత్రి సమయంలో 100 నంబర్కి వచ్చిన కాల్ ద్వారా బండ్లమొట్టు పోలీస్ స్టేషన్ పరిధిలోని మేకలదిన్నె తండాకు చెందిన బాణావత్ బోడి బాయ్ (వయస్సు 60 సంవత్సరాలు), సుగాలి కులం అను ఆమె, కనిపించకపోవడంతో పోలీసులు వెంటనే చర్యలు చేపట్టారు. సబ్ఇన్స్పెక్టర్ సయ్యద్ షామీర్ బాషా సిబ్బందితో కలసి వెంటనే సంఘటన స్థలానికి చేరుకొని, పరిస్థితులను పూర్తిగా అర్థం చేసుకున్నారు. విచారణలో తెలిసిన ప్రకారం, బాణావత్ బోడి బాయ్ భర్త బికనా నాయక్ పోలేపల్లి, దుర్గి మండల్ వద్ద నివసిస్తూనే, వారి పూర్వీక గ్రామమైన మేకలదిన్నె తండాకు చెందినది. బంధువుల మరణ వార్త అందడంతో ఆమె రాయవరం నుండి మేకలదిన్నె తండా కు ఆర్టీసీ బస్ బయలుదేరింది. మార్గమధ్యంలో ఉదయం 10 గంటల సమయంలో గండిగనములు గ్రామానికి చేరి, అక్కడినుంచి కాలినడకన తండాకు సాగింది.స్థానిక ఆవులు కాసే వారి ప్రకారం ఉదయం 11 గంటల సమయంలో ఆమెను చూసినట్లు తెలిపినా, ఆ తరువాత ఆమె సాయంత్రం 7 గంటలకు వరకు ఇంటికి రాకపోతే చుట్టూ అడవిలో వెతికిన కనిపించకపోవడంతో కుటుంబ సభ్యులు పోలీసులకు డయల్ 100 ద్వారా సమాచారమిచ్చారు. రాత్రంతా ఎస్ఐ పర్యవేక్షణలో పోలీసులు మరియు గ్రామస్థులు విస్తృత గాలింపు చర్యలు చేపట్టారు.తదుపరి ఉదయం బండ్లమొట్టు ఎస్సై సయ్యద్ షామీర్ బాషా, సిబ్బంది డ్రోన్ సహాయంతో అటవీ ప్రాంతాన్ని విభజించి గాలింపు జరిపారు. సిబ్బంది అడవిలో ప్రక్కన ఉన్న పొదలు, గుట్టల ప్రాంతాల్లో కూడా జాగ్రత్తగా వెతికారు. కష్టతరమైన



పరిస్థితుల్లోనూ పోలీసులు తక్షణ చర్యలతో మేకలదిన్నె తండా అడవి లో బాణావత్ బోడి బాయ్ను సురక్షితంగా కనుగొన్నారు.ఆమెను కుటుంబ సభ్యులకు అప్పగించగా, పోలీసుల వేగవంతమైన స్పందన, కుటంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు అని అన్నారు.



# వర్షాలకు జన జీవనానికి ఇబ్బంది లేకుండా చర్యలు

## ఎర్రవాగు, కంతేరు వాగు, కోటెళ్లవాగు గండి పడే ప్రమాద నివారణ చర్యలు షురూ..



### వర్ష ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించిన కలెక్టర్

**గుంటూరు కలెక్టరేట్ మేజర్ న్యూస్ :** గుంటూరు నగరంలోను, జిల్లాలో వివిధ ప్రాంతాల్లో వర్ష ప్రభావిత ప్రాంతాల్లో జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా గురువారం పర్యటించారు. గురువారం ఉదయం నుండి వర్షాలు విస్తృతంగా కురుస్తుండటంతో లోతట్టు ప్రాంతాలు, నీరు నిల్వ ఉండే ప్రాంతాల్లో పర్యటించారు. మూడు వంతెనలు వద్ద, బ్రాడిపేట నాలుగవ లైన్ మీదుగా పర్యటించి పట్టాభిపురం అండర్ వే బ్రిడ్జి (కంకర గుంట బ్రిడ్జి) ని పరిశీలించారు. విపత్తుల సమయంలో జన జీవనానికి ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని నగర పాలక సంస్థ అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా ఎక్కువ వర్షాలు కురిసే సమయంలో అత్యంత అప్రమత్తతతో వ్యవహరించాలని, ఎక్కడా నీరు నిలువ లేకుండా చూడాలని అన్నారు. మురుగు నీటి వ్యవస్థను మరింత పక్కాగా చేపట్టాలని సూచించారు. అచ్చుట నుండి నంబూరు వద్ద బుడంపాడు కాలువను, గుంటూరు చానెల్, గుంటూరు నల్లాను పరిశీలించారు. గుంటూరు చానెల్, గుంటూరు నల్లా నుండి ప్రవాహం సక్రమంగా జరిగి, నంబూరు గ్రామానికి ఇబ్బంది లేకుండా ఉండటానికి అవసరమగు కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని జలవనరుల శాఖ పర్యవేక్షక ఇంజనీర్ ను ఆదేశించారు. నంబూరు వద్ద ఆక్రమణలు తొలగించుటకు చర్యలు తీసుకోవాలని రెవిన్యూ డివిజనల్ అధికారిని ఆదేశించారు. కంతేరు రోడ్ అండర్ బ్రిడ్జి వద్ద పరిస్థితిని పరిశీలించారు. ఎర్రవాగు, కంతేరు వాగు, కోటెళ్లవాగు లను పరిశీలించారు. ఎర్రవాగు, కంతేరు, కోటెళ్లవాగులకు గండి పడే అవకాశాలు ఉన్న ప్రదేశాలు గుర్తించి తగిన అంచనాలు తయారు చేయాలని ఆదేశించారు. నగర పాలక సంస్థ అదనపు కమిషనర్ చల్లా ఓబులేసు నిత్యం చేపడుతున్న కార్యక్రమాలు, విపత్తుల సమయంలో చేపడుతున్న కార్యక్రమాలను వివరించారు. కాలువలలో ప్లాస్టిక్ వంటి వ్యర్థాలు మురుగు నీటి పారుదలకు ఆటంకం కలుగజేయకుండా 82 ప్రదేశాల్లో మెష్ లను ఏర్పాటు చేశామన్నారు. జలవనరుల శాఖ పర్యవేక్షక ఇంజనీర్ వెంకట రత్నం - బుడంపాడు కాలువ నీటి పారుదల వ్యవస్థను వివరించారు. ఎర్రవాగు, కంతేరు, కోటెళ్లవాగులకు ఆగస్టులో కురిసిన వర్షాలకు రహదారులపైన నీరు ప్రవహించిందన్నారు. కంతేరు, కొప్పర, ఖాజా, కాకాని, జాతీయ రహదారిపై నుండి గుంటూరు చానెల్ కు నీటి ప్రవాహం వస్తుందని, దాని నుండి గుంటూరు నల్లాకు ప్రవాహం వస్తుందని నంబూరు గ్రామస్తులు తెలిపారు. సరైన కాలువ వ్యవస్థ లేక అధిక వర్షాలు పడే సమయంలో గ్రామం చుట్టూ నీరు వస్తుందని, దాదాపు ఆరు వార్డుల గ్రామస్తులు ఇబ్బందులకు గురి అవుతున్నారని తెలిపారు. గ్రామంలో కనీసం



ఒక బ్రిడ్జిని ఎత్తుగా నిర్మించాల్సిన అవసరం ఉందని వివరించారు. కాలువలోకి నీటి ప్రవాహం వెళ్ళే మార్గంలో కొన్ని ఆక్రమణలు ఉన్నాయని వాటిని తొలగించి నంబూరి కాలువలోకి నీరు పారుటకు ఒక కిలో మీటరు మేర కాలువను నిర్మించాలని కోరారు. గ్రామం మధ్యలో ఉన్న గుంటూరు చానెల్ రెండు వైపుల గట్టులను బలోపేతం చేయాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.జాతీయ రహదారి నుండి తాడికొండ రహదారిలో ఎక్కువ వర్షాలు కురిస్తే కంతేరు రోడ్ అండర్ బ్రిడ్జి వద్ద దాదాపు 15 అడుగుల మేర నీరు నిలుస్తుందని గ్రామస్తులు తెలిపారు. ఎర్రవాగు ప్రవాహం తీవ్రంగా ఉంటుందని, ఆగస్టులో కురిసిన వర్షాలకు నిలువెత్తు నీటితో రహదారి మునిగిందన్నారు. ఈ కార్యక్రమంలో నగర పాలక సంస్థ ముఖ్య పట్టణ ప్రణాళిక అధికారి రాంబాబు, పర్యవేక్షక ఇంజనీర్ సుందరరామి రెడ్డి, రెవిన్యూ డివిజనల్ అధికారి శ్రీనివాస రావు, తదితరులు పాల్గొన్నారు.

## వర్షాలు పట్ల జిల్లా యంత్రాంగం అప్రమత్తం - పిడుగుపాటుపై ప్రజల్లో అవగాహన కల్పించాలి



**గుంటూరు కలెక్టరేట్ మేజర్ న్యూస్ :** జిల్లాలో ప్రస్తుతం కురుస్తున్న వర్షాలు పట్ల జిల్లా యంత్రాంగం అప్రమత్తం అయింది.వర్షాలు వలన గురువారం పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాలకు సెలవు ప్రకటించారు. వర్షాల పరిస్థితిపై గురువారం టెలి కాన్ఫరెన్స్ ను జిల్లా కలెక్టర్ నిర్వహించారు. వర్షాలు పట్ల జిల్లా యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా అధికారులను ఆదేశించారు. గండి పడే అవకాశం ఉన్న వాగులు, వంకలు, చెరువులను నిరంతరం పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. స్థానికంగా కురుస్తున్న వర్షాలు పట్ల పూర్తి అప్రమత్తంగా ఉండటమే కాకుండా ఉన్నత అధికారులకు తక్షణం సమాచారం అందించాలని అన్నారు. లోతట్టు ప్రాంతాల ప్రజలకు అవసరం మేరకు సురక్షిత ప్రాంతాలకు తరలించాలన్నారు. పంటలు రక్షించుకునే విధంగా రైతులకు తగు సూచనలు జారీ చేయాలన్నారు. చెరువులు, వాగులు, నదులు వాటి ప్రవాహం ఆధారంగా దాటుటకు, ఈదుటకు ప్రయత్నించవద్దని సూచించారు. వర్షాలు ఉన్నప్పుడు, తర్వాత కూడా తాగునీరు కలుషితం కాకుండా అన్ని చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఇబ్బందికరంగా ఉన్న విద్యుత్ స్థంబాలు, కరెంట్ షాక్ కు అవకాశం ఉన్న వాటిని గుర్తించి తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. విద్యుత్ స్థంబాలు, చెట్లు వంటివి పడినపుడు తక్షణం తొలగించాలని అన్నారు. గర్భిణీలు, అత్యవసర వైద్య సేవలు అవసరం ఉన్నవారిని తక్షణం ఆసుపత్రులకు తరలించాలని ఆదేశించారు. అత్యవసర శస్త్ర చికిత్సలకు విద్యుత్ అంతరాయం ఉండకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఎక్కడా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగరాదని స్పష్టం చేశారు.

### పిడుగుపాటుపై ప్రజల్లో అవగాహన

పిడుగుపాటుపై ప్రజల్లో అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ చెప్పారు. వర్షాలు కురిసే సమయంలో చెట్ల కింద, నీటి వసతులకు దగ్గరగా ఉండకుండా అందరికీ సమాచారం అందించాలని అన్నారు. రియల్ టైమ్ సమాచారం వస్తుందని, దానిని ప్రజలకు చేరే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

### కంట్రోల్ రూమ్ లు ఏర్పాటు

జిల్లా కలెక్టర్ కార్యాలయంతో పాటు డివిజన్, మండలలలో కంట్రోల్ రూమ్ లు ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ చెప్పారు. జిల్లా కలెక్టర్ కార్యాలయంలో 0863 2234014 ఫోన్ నంబరుతో కంట్రోల్ రూమ్ పని చేస్తుందని చెప్పారు. ప్రజలు సమాచారం అందించవచ్చని, సమాచారం పొందవచ్చని తెలిపారు. గుంటూరు నగర పాలక సంస్థ అదనపు కమిషనర్ చల్లా ఓబులేసు మాట్లాడుతూ నగరంలో 12, 13 ప్రాంతాల్లో నీరు నిలువ ఉండే అవకాశాలు ఉన్నాయని, అటువంటి ప్రాంతాల్లో సామగ్రితో సిద్ధంగా ఉన్నామన్నారు. హోర్డింగ్ లు వంటివి పడినప్పటికీ తక్షణం తొలగించుటకు సిద్ధం చేశామన్నారు. తెనాలి, గుంటూరు డివిజన్ లలో చేపట్టిన చర్యలను సబ్ కలెక్టర్ అంజనా సిన్హా, రెవిన్యూ డివిజనల్ అధికారి తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా రెవిన్యూ అధికారి ఎన్.ఎస్.కె. ఖాజావలి, జిల్లా అధికారులు, తహసీల్దార్లు తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముందుగా గురువారం ఉదయాన్నే గుంటూరు నగరం లేని పది చోట్ల నూతన ప్రాంతాలను, డ్రైనేజీ మార్గాల నిర్వహణ తీరును జిల్లా కలెక్టర్ పరిశీలించారు.

## పంట పొలాల్లో నీరు నిలవకుండా రైతులు చర్యలు తీసుకోవాలి



**సత్తెనపల్లి, మేజర్ న్యూస్ :** వర్షాల కారణంగా నీరు నిలుచున్న పంట పొలాల్లో అధిక నీరు తీసివేసి, మొక్కలు చనిపోవడం గమనిస్తే కాపర్ ఆక్సీ క్లోరైడ్ 3 గ్రాములు లేదా కార్బెన్డజిమ్ 1 గ్రాము లీటర్ నీటికి వేర్లు తడిచేలా పోసుకోవాలని పల్నాడు జిల్లా వ్యవసాయ అధికారి ఎం జగ్గారావు అన్నారు. గురువారం మండలంలోని గుడిపూడి గ్రామంలో ..ప్రత్తి పంట క్షేత్ర సందర్శన చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ మగాడిలో పంట ఉరకేత్తకుండా కాపాడుకునేందుకు ఎకరా కు 20 కిలోల నత్రజని మరియు 10 కిలోల పొటాష్ ఎరువు వేసుకోవాలి. 19:19:19 లేదా 13:0:45. 10 గ్రాములు ఒక లీటరు నీటికి కలిపి పైపాటుగా పిచికారీ చేసుకోవాలన్నారు. అలాగే రైతులు అందరూ సామూహికంగా లింగాకర్షణ బుట్టలు ఒక ఎకరానికి 8 నుంచి 10 లింగాకర్షక బుట్టలు ఏర్పాటు చేసుకోవాలి అని చెప్పారు. గులాబీ రంగు పురుగు ఉధృతిని గమనించవచ్చు అని తెలియజేశారు. అలాగే పచ్చదోమ మరియు తెల్లదోమ ఉధృతి గమనించినట్లయితే ఇమిడాక్లోప్రిడ్ 100 మి. లీ/1 ఎకరాకి లేదా థియామెథాక్సామ్ 80 గ్రాములు/1 ఎకరానికి పిచికారి చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సహాయ వ్యవసాయ సంచాలకులు బి రవి బాబు, వ్యవసాయ అధికారి బి సుబ్బారెడ్డి, గ్రామ వ్యవసాయ సహాయకులు, మరియు గ్రామ రైతులు పాల్గొనడం జరిగింది.

## జగన్ ప్రభుత్వంలోనే నకిలీ మద్యం మూలాలు



**గుంటూరు జిల్లా మేజర్ న్యూస్ :** రాష్ట్రంలో మద్యం మూలాలన్నీ జగన్ ప్రభుత్వంలోనివేనని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే, అసెంబ్లీ లెజిస్లేటివ్, వెల్ఫేర్ కమిటీ చైర్మన్ నసీర్ అన్నారు. గురువారం మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో ఎమ్మెల్యే నసీర్ మీడియా సమావేశంలో మాట్లాడారు. రాష్ట్రంలో మద్యం విధానాన్ని పారదర్శకంగా నిర్వహిస్తున్నామని స్పష్టం చేశారు. గత ప్రభుత్వంలో ఒక్క బాటిల్ అయినా స్కాన్ చేశారా ? అని జగన్ ను సూటిగా ప్రశ్నించారు. గత ప్రభుత్వంలో 30 వేల కేసులు ఎన్డీపీఎల్ నమోదైన విషయాన్ని మర్చిపోయారా అని నిలదీశారు. కల్తీ మద్యం విషయంలో వేళ్లన్నీ జోగి రమేష్ వైపే దోషిగా చూపిస్తున్నాయని తెలిపారు. ప్రస్తుతం సురక్ష యాప్ ద్వారా నకిలీలను గుర్తించే విధానాన్ని తీసుకొచ్చామన్నారు. గత ప్రభుత్వంలో మద్యం విక్రయాల్లో హానికరమైన రసాయనాలు ఉన్నట్లు కేంద్రమే స్పష్టం చేసిందని చెప్పారు. జగన్ మద్యానికి జంగారెడ్డిగూడెంలో 27 మంది బలైన విషయాన్ని రాష్ట్ర ప్రజలు మర్చిపోలేదని తెలిపారు. ప్రస్తుతం పీపీపీ పద్ధతిలో 10 మెడికల్ కాలేజీల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని, దీని ద్వారా వైద్య విద్య బలోపేతం కానుందని స్పష్టం చేశారు. రాబోయే రెండు, మూడేళ్లలో 1750 మెడికల్ సీట్లను అందుబాటులో తీసుకు రానున్నట్లు తెలిపారు. అందులో 220 సీట్లు రాష్ట్రానికి వస్తాయని వెల్లడించారు. 110 సీట్లు కన్వీనర్ కోటాలో మెరిట్ స్టూడెంట్స్ కు అందించేటు అవకాశం ఉంటుందన్నారు. ప్రతి ఒక్కరికీ రిజర్వేరేషన్ పద్ధతితో వైద్య విద్య అందనుందని స్పష్టం చేశారు. పీపీపీ పద్ధతిలో 33 ఏళ్లకు మాత్రమే లీజుకు ఇచ్చినట్లు తెలిపారు. అభివృద్ధి అనంతరం ప్రభుత్వ ఆస్తిగా మారుతుందని, దీనిపై జగన్ దుష్ప్రచారం దారుణమని మండిపడ్డారు.

## ఉద్యాన పంటలను ప్రోత్సహించాలి : ప్రభుత్వ చీఫ్ విప్ జీవి



**వినుకొండ మేజర్ న్యూస్ :** వినుకొండ నియోజకవర్గంలో రైతులు ఉద్యాన పంటలను సాగు చేసే విధంగా అధికారులు ప్రోత్సహించాలని ప్రభుత్వ చీఫ్ విప్, సీనియర్ శాసనసభ్యులు జీవి ఆంజనేయులు సూచించారు. గురువారం వినుకొండ పట్టణంలోని చీఫ్ విప్ కార్యాలయంలో ఉద్యాన శాఖ అధికారులతో చీఫ్ విప్ జీవి సమీక్ష నిర్వహించారు. అధిక ఆదాయం ఇచ్చే పంటలైన పండ్లు కూరగాయలు సుగంధ ద్రవ్యాలు వంటి పంటలను రైతులు సాగు చేసే విధంగా అధికారులు అవగాహన కలిగించి ప్రోత్సహించాలని తెలిపారు. కూటమి ప్రభుత్వం ఉద్యాన పంటలకు, పరికరాలకు అందిస్తున్న రాయితీలు అంటే పథకాలను రైతులకు వివరించాలని కోరారు. ఉద్యాన పంటల సాగును ప్రోత్సహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం 2025-26 సంవత్సరానికి రాయితీ నిధులు ఇవ్వడం జరిగిందన్నారు. ఉద్యాన పంటలతో తక్కువ ఖర్చుతో అధిక లాభాలు రైతులు ఆర్జించవచ్చని తెలిపారు. వినుకొండను హార్టికల్చర్ హబ్బుగా తీర్చి దిద్దటమే తమ ధ్యేయమని, అధికారులు సహకరించి రైతుల్లో అవగాహన పెంపొందించాలని వివరించారు. వినుకొండ నియోజకవర్గంలో ఈ సీజన్ పూర్తయ్యే నాటికి 17వేల ఎకరాలలో ఉద్యానవన పంటలు కొత్తగా వేయించాలని ఉద్యాన, అనుబంధ వ్యవసాయ అధికారులను ఆదేశించారు. సమావేశంలో వ్యవసాయ, ఉద్యానవన శాఖల అధికారులు పాల్గొన్నారు.